

కలెక్టర్ హరినారాయణన్ నుంచి అవార్డు అందుకుంటున్న సత్యవాణి, సుస్మిత, పెంచలయ్య



నిర్మలానందబాబా, ఏ. సాలెంరాజు, మందారాణి, ఆర్‌కే.యతిరాజ్




అబ్దుల్ సుభాన్, వై. శ్రీనివాసరావు, ఎం. బాబి, ఎం. నాగేశ్వరమ్మ



కే. రామకృష్ణారెడ్డి, ఏ. శివక్రిష్ణారెడ్డి, వై. రంగనాథ్, ఎస్. సుమాన్



కే.ముత్యాలరావు, ఎం.కాంతికుమార్, సుబ్బారావు, కుమార్



డా.గంగాధర్, హెచ్‌ఎస్ హుస్సేన్‌బాషా, ఆర్. నరిహరరావు, వి. వెంకటేశ్వరరావు




జి. బాలకృష్ణ, డాక్టర్ వెంకటరమణ, బాలమురళీకృష్ణ, మురళీకృష్ణ



శ్రీనివాసులు, గుండ్రాల నరేంద్రబాబు, ఎం. త్రివేణి, మహ్మద్ రియాజ్



స్వప్నసింగ్, కోటేశ్వరరావు, ఎం. శ్రావణి, సుబ్రహ్మణ్యం,



డాక్టర్ బ్రిజిత, సురేష్ రామచంద్రారెడ్డి, శర్మద



శ్రీనివాసులు, సుబ్బరాజు, రామకోటేశ్వరరావు, విజేత



ముష్కరులను తుదముట్టిస్తూ..



అగ్నికి ఎదురెళ్లి..



బ్రిటీష్ హయాంలో దీనస్థితిని కళ్లకు కట్టినట్టు ప్రదర్శిస్తున్న విద్యార్థులు



కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికార యంత్రాంగం

మదినిండా.. మువ్వన్నెల జెండా!

జిల్లావ్యాప్తంగా 'గణతంత్ర' సంబరం

నెల్లూరు (సాంస్కృతికం) : ఊరూరా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. జిల్లా కేంద్రం మొదలు గ్రామస్థాయి వరకు దేశభక్తి ఉప్పొంగింది. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. అలాగే ప్రైవేటు సంస్థలు, వాణిజ్య సముదాయాలు తదితర ప్రాంతాల్లోనూ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి తమ దేశభక్తిని చాటుకున్నారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులోని పోలీస్ కవాతు మైదానంలో కలెక్టర్ ఎం.హరినారాయణన్ జాతీయ జెండాను ఎగుర వేసి, పోలీసు వందనం స్వీకరించారు. అనంతరం శాంతి కపోతాలు ఎగురవేశారు. చివరగా విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. కాగా వివిధ శాఖలు రూపొందించిన శకటాలు సభికులను ఆకట్టుకున్నాయి. అటవీ, వ్యవసాయ, విద్య శాఖ శకటాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నాయి. జాతీయ ఓటరు దినోత్సవ శకటం, గృహ నిర్మాణ శాఖలు ప్రోత్సాహక బహుమతులు అందుకునాయి. మైదానంలో పలు శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేసి తమ పనితీరు, బ్రాండ్లను తెలియ జేశాయి. వీటిని కలెక్టర్, ఇతర అధికారులు సందర్శించారు. స్వాతంత్ర్య సమర యోధులైన కేవీ. చలమయ్య, అరుణా చలం జగన్నాథం లను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్యే ఆనం రామనారా యణరెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, జిల్లా న్యాయాధికారి యామిని, ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, నగర కమిషనర్ వికాస్ మర్మత్, డీఆర్‌ఓ లవన్న తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం కస్తూర్బా కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అన్ని శాఖల జిల్లా ఉన్నతాధికారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

● అలరించిన నృత్య ప్రదర్శనలు

జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు మతసామరస్యం, దేశభక్తితోపాటు స్వాతంత్ర్య సమరం స్ఫూర్తిని నింపే గీతాలతో నృత్య ప్రదర్శనలు, పిరమిడ్స్ ప్రదర్శించి ప్రేక్షకుల జేజేలు అందుకున్నారు. అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.



● పోలీసు శునకాలు భళా!

పోలీసు జాగిలాలు (శునకాలు) ప్రదర్శించిన ప్రతిభా పాఠవాలకు అధికారులు, ప్రేక్షకులు అభినందనలు తెలిపారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి సెల్యూట్ చేయడంతోపాటు బాంబును కనిపెట్టడం, సాహసోపేత (హార్డిల్స్) విన్యాసాలు, దొంగలను పసిగట్టి వేటాడటం వంటి విన్యాసాలను ప్రదర్శించాయి. అలాగే అగ్ని మాపక దళం ప్రదర్శించిన విన్యాసం ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేపింది.



మైదానంలో భరతమాత వేషధారణలో..

ప్రగతిపథంలో నడిపేందుకు సహకరించండి

● గణతంత్ర వేడుకలో కలెక్టర్ హరినారాయణన్



నెల్లూరు (ఆంధ్రజ్యోతి) : జిల్లాను ప్రగతిపథంలో నడిపించడానికి అందరూ తమవంతు సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహనీయులను నేటితరం స్ఫూర్తిగా తీసుకొని, వారి బాటలో అడుగులు వేయాలని కోరారు. నెల్లూరులోని పోలీసు కవాతు మైదానంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రసంగించారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి, సంక్షేమ పనులు, భవిష్యత్‌లో తీసుకునే చర్యలను ఆయన వివరించారు. 'ప్రస్తుత రబీ సీజన్‌లో 2.55 లక్షల ఎకరాల్లో పంటలు సాగు జరుగుతున్నాయి. మిచౌంగ్ తుఫాన్ కారణంగా 932 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. 3822 మంది ఉద్యాన రైతులకు పెట్టుబడి రాయితీ కింద రూ.2.33 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రతిపాదించాం. ముదివర్తి-ముదివర్తిపాలెం మధ్య పెన్నా నదిపై సబ్ మెర్సిబుల్ కాజ్ వే నిర్మాణ పనులు రూ.93.32 కోట్లతో చేపట్టేందుకు ఆమోదం లభించింది. మర్రిపాడు మండలంలో 397 ఎకరాలను స్థిరీకరించేందుకు చాబోలు రిజర్వాయర్ నిర్మాణానికి రూ.88.47 కోట్లు మంజూ రవగా అందుకు అవసర మైన భూసేకరణ పనులు కొనసాగుతున్నాయి. సోమశిల ఆనకట్ట వద్ద దెబ్బతిన్న ఆప్రాన్ పనులు రూ.117.10 కోట్లతో మొదలయ్యాయి. ఇప్పటి వరకు 25 శాతం పనులు పూర్తయ్యాయి. బోగోలు మండలంలో జువ్వలదిన్నె వద్ద రూ.288.89 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తయింది. ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయి. ● నాడు-నేడు రెండో విడత కార్యక్రమం కింద 1376 పాఠశాలల్లో రూ.465.79 కోట్ల అంచనాలతో పనులు జరుగుతున్నాయి. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద మొదటి విడత 663 శిబిరాలు ఏర్పాటు చేసి 18.88 లక్షల మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాం. జనవరి నుంచి జూన్ వరకు రెండో విడతలో మరో 724 వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నాం. నెల్లూరు నగరానికి సంగం ఆనకట్ట నుంచి రూ.556 కోట్ల అంచనాతో సమగ్ర తాగునీటి సరఫరా పథకం చేపట్టి పనులు పూర్తి చేశాం. శాశ్వత భూహక్కు - భూరక్ష పథకం కింద 737 గ్రామాలకు 325 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తయింది. 234 గ్రామాల్లో భూహక్కు పత్రాలను రైతులకు అందజేశాం. ● రామాయపట్నం పోర్టు నిర్మాణానికి కేటాయించిన 850 ఎకరాలకు గానూ 765 ఎకరాలను సేకరించి ఒక బెర్తు నిర్మాణం కూడా పూర్తయింది. ఇండస్ట్రియల్ హబ్ నిర్మాణానికి అవసర మైన 4827 ఎకరాలకు 1604 ఎకరాల పట్టా భూమి సేకరణ జరుగుతోంది. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద జిల్లాలో 86,122 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 16019 ఇళ్లు పూర్తయ్యాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.54.17 కోట్లు విడుదల కాగా వాటిని అన్ని గ్రామ పంచా యతీల్లో జమ చేశాం. ● నెల్లూరు నగరంలో 27312 టిడ్కో ఇళ్లు మంజూరు కాగా వాటిలో 4800 ప్లాట్లను లబ్ధిదారులకు అందజేశాం. మిగిలిన 22512 టిడ్కో ఇళ్లల్లో మౌలిక వసతులు కల్పించి ఫిబ్రవరి నెలాఖరు నాటికి లబ్ధిదారులకు అందజేస్తాం. గడప గడపకు మన ప్రభుత్వం పథకం కింద 5235 పనులు రూ.225 కోట్ల అంచనాతో మంజూరయ్యాయి. రూ.100 కోట్ల విలువైన 2444 పనులు పూర్తయ్యాయి' అంటూ కలెక్టర్ జిల్లా ప్రగతి పురోగతిని వివరించారు.



ప్రథమ బహుమతి అందుకున్న అటవీ శాఖ శకటం



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ హరినారాయణన్



కస్తూరిబా కళాక్షేత్రంలో విద్యార్థుల ప్రదర్శన

సరిగ్గా పదేళ్ల క్రితం దిగ్గజాలు కొలువుదీరిన నెల్లూరు కాంగ్రెస్ ఇప్పుడు నాయకత్వమే లేక అచేతనంగా మారిపోయింది. సంప్రదాయ ఓటర్లు, అభిమానులు ఉన్నా జనాకర్షక నాయకత్వలేమితో కాంగ్రెస్ పార్టీ దాదాపుగా మనుగడ కోల్పోయినట్లుగానే కనిపించింది. అయితే మొన్నటి తెలంగాణ ఫలితాలతో కాంగ్రెస్ సజీవంగానే ఉందనే నమ్మకం ఆ పార్టీ శ్రేణుల్లో కలిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందనే ఆశ ఆ పార్టీ నేతల్లో చిగురిస్తోంది. పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్.షర్మిల బాధ్యతలు తీసుకోవడంతో కాంగ్రెస్ అభిమానుల్లో ఆ ధైర్యం మరింత పెరిగింది.


నాటి వైభవం నేడొచ్చేనా!?

సంప్రదాయ ఓటర్లు ఉన్నా నాయకత్వ లేమి!

నేడు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రాక


పూర్వ వైభవంపై కేడర్‌లో చిగురిస్తున్న ఆశలు

నెల్లూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రాజకీయ ఉద్దండులందరూ కాంగ్రెస్ పార్టీ నుంచే ప్రాతినిధ్యం వహించారు. నేదురుమల్లి, ఆనం, మేకపాటి కుటుంబాలు కాంగ్రెస్‌తోనే ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నాయి. అయితే, రాష్ట్ర విభజన కారణంగా ప్రజలు కాంగ్రెస్‌కు దూరం కాగా, వైసీపీ ఆవిర్భావంతో నాయకులు ఆ పార్టీలోకి వలస వెళ్లిపోయారు. ప్రస్తుతం ఐదేళ్ల వైసీపీ పాలన చూసిన నాయకులు, కార్యకర్తలు, అట్టడుగు వర్గాలు విసిగిపోయి మళ్లీ కాంగ్రెస్ వైపు చూస్తున్నాయి. తెలంగాణలో సమర్థవంతమైన నాయకత్వంతో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం దక్కినట్లే సమర్థులైన నాయకులు పీసీసీ పగ్గాలు చేపడితే ఇక్కడా పార్టీకి పునరుజ్జీవం వస్తుందని ఆశించారు. సరిగ్గా ఆ సమయంలో వైఎస్సార్ కుమార్తెగా తన ప్రసంగాలతో, పాదయాత్రలో ప్రజలను విశేషంగా ఆకర్షించిన షర్మిల పీసీసీ పగ్గాలు చేపట్టడంతో కాంగ్రెస్ అభిమానుల్లో కొండంత ధైర్యం వచ్చింది.



● ఆమె ఆధారం

కాంగ్రెస్ అభిమానుల ఆశలు నెరవేర్చే బాధ్యత షర్మిల భుజస్కంధాలపై ఉంది. బలమైన అధికార పక్షం, అంతే బలమైన ప్రతిపక్షం ఉన్న రాష్ట్రంలో మూడో ప్రతిపక్ష పార్టీ బలం పుంజుకోవాలంటే సామాన్య విషయం కాదు. ఇప్పటికిప్పుడు సాధ్యపడే పనికాదు. అయితే మనసు పెట్టి ప్రణాళికాబద్ధంగా ప్రయత్నిస్తే కొంత కాలానికి అది సాధ్యం కాకపోదు. ఆ ప్రయత్నంలో తొలుత క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని బలోపేతం చేసుకోవాలి. కాంగ్రెస్ నుంచి వైసీపీలోకి వెళ్లిన నాయకులను తిరిగి పార్టీలోకి ఆకర్షించాలి. శ్రేణుల్లో నమ్మకం కలిగేలా రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడాలి. అప్పుడే బలమైన నాయకులు క్షేత్రస్థాయిలో నాయకత్వ పగ్గాలు చేపట్టడానికి ముందుకు వస్తారు. ఊరూరా నాయకులు సిద్ధమైతే ఇక యుద్ధానికి కాంగ్రెస్ సిద్ధమైనట్లే.



● నేతలతో నేడు భేటీ

పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిల తొలిసారిగా శనివారం నెల్లూరుకు వస్తున్నారు. నగరంలోని ఇందిరాభవన్‌లో జరిగే నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో ఇనమడుగు సెంటర్, ఆత్మకూరు బస్టాండ్, కనక మహల్ మీదుగా ఇందిరాభవన్‌కు మధ్యాహ్నం 2 గంటలకు చేరుకోనున్నారు. షర్మిల వెంట ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్య ఠాగూర్, మాజీ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావ్, ఇతర నేతలు డాక్టర్ సీలకం రాఘురం రఘువీరారెడ్డి, కొప్పుల రాజు, గిడుగు రుద్రరాజు, మేయప్పన్, జేడీ శీలం, సిరివెళ్ల ప్రసాద్, మస్తాన్‌వలి తదితరులు ఉంటారు.

వెంకటగిరి వైసీపీలో అసమ్మతి సెగలు

● అభ్యర్థిని మార్చాలని నాయకుల డిమాండ్.. కుదరదన్న విజయసాయి

● సహకరించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరిక



విజయసాయితో సమావేశమైన వైసీపీ నాయకులు

నెల్లూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : వెంకటగిరి వైసీపీలో అసమ్మతి సెగలు రాజుకున్నాయి. నియోజకర్గ ఇన్‌చార్జి నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డికి వ్యతిరేకంగా ఆ పార్టీ నాయకులు గొంతు విప్పారు. అభ్యర్థిని మార్చాలని, ఆయనే అభ్యర్థి అయితే సహకరించమని తెగేసి చెప్పారు. అయితే విజయసాయిరెడ్డి అందుకు ససేమిరా అన్నారు. నేదురుమల్లికి సహకరించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ నెల 25వ తేదీన వెంకటగిరిలో అసమ్మతి నాయకులను విజయసాయి తాడేపల్లికి పిలిపించుకున్నారు. వెంకటగిరి వైసీపీ కన్వీనర్ ఢిల్లీబాబు, ఎంపీపీ తనుజారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దొంతు శారద, రాష్ట్ర చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, బాలయ్యపల్లి ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, వెంకటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ రావు, రాపూరు ఎంపీపీ ప్రసన్న, జడ్పీ వైస్ చైర్మన్ ప్రసూన, పెంచలకోన మాజీ చైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి, రమణారెడ్డి, కలువాయి జడ్పీటీసీ అనిల్‌రెడ్డి, పలువురు సర్పంచులతోపాటు సైదాపురానికి చెందిన నాయకులు విజయసాయిని కలిశారు. సమావేశంలో రాంకుమార్ ముందు మాట్లాడటానికి నాయకులు ఇష్టపడకపోవడంతో ఆయన్ను మరో గదిలోకి పంపి విజయసాయి ఒక్కరే వారితో మాట్లాడారు. అత్యధికశాతం మంది నాయకులు రాంకుమార్‌రెడ్డి వ్యవహారశైలిపై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. తామంతా ఆనం వర్గమనే ఉద్దేశంతో తమను పక్కన పెట్టేశారని, ఏమాత్రం విలువ ఇవ్వలేదని వాపోయారు. ఆయన అభ్యర్థి అయితే తాము ఏమాత్రం సహకరించమని, అభ్యర్థిని మార్చితేనే పనిచేస్తామని స్పష్టం చేసినట్లు తెలిసింది. అయితే అభ్యర్థి మార్పు కుదరదని, పార్టీ కోసం సర్దుకొనిపోవాలని విజయసాయి కోరినట్లు తెలిసింది. అలా సర్దుకుపోని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు సమాచారం. అయితే ఈ హెచ్చరికలను అసమ్మతి నాయకులు లెక్క చేయకపోవడంతో వైసీపీ అధిష్ఠానం వెంకటగిరి అభ్యర్థి విషయంలో పునరాలోచనలో పడినట్లు జోరుగా ప్రచారం నడుస్తోంది.

మున్సిపల్ కమిషనర్ల బదిలీ

నెల్లూరు (సిటీ) : సార్వత్రిక ఎన్నికల వేడి దగ్గర పడుతున్నకొద్దీ ప్రభుత్వ శాఖల్లో బదిలీలు వేగం పుంజుకుంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లను భారీగా బదిలీ చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు కార్పొరేషన్‌లో కార్యదర్శిగా ఉన్న కే హేమావతిని గ్రేటర్ విశాఖ జోనల్ కమిషనర్‌గా, ఎన్టీఆర్ జిల్లా తిరువూరు కమిషనర్ బాలకృష్ణను కార్పొరేషన్‌లో సూపరింటెండెంట్‌గా, సూళ్లూరుపేట కమిషనర్ నరేంద్ర కుమార్‌ను కార్పొరేషన్‌లో సూపరింటెండెంట్‌గా ఆత్మకూరు కమిషనర్ బీ నాగేశ్వరరావును దాచేపల్లి కమిషనర్‌గా బదిలీ చేశారు. అలాగే బుచ్చి నగర పంచాయతీ కమిషనర్ ఎల్ చంద్రశేఖర్‌రెడ్డిని పొదిలి కమిషనర్‌గా, ఆయన స్థానంలో మాచర్ల మున్సిపాలిటీ మేనేజర్ ఈవీ రమణబాబును నియమించారు. కందుకూరు కమిషనర్ ఎస్ మనోహర్‌ను అమలాపురానికి, ఈయన స్థానంలో బద్వేల్ కమిషనర్ కేవీ కృష్ణారెడ్డిని నియమించారు. కాగ నుడా కార్యదర్శి రవికుమార్‌ను గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్‌గా, ఈయన స్థానంలో ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సెక్రటరీ ఎం శ్రీలక్ష్మి నియమితులయ్యారు.

● 26 మంది ఎంపీడీవోల బదిలీ

నెల్లూరు (జడ్పీ) : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 26 మంది ఎంపీడీవోలను ఇతర జిల్లాలకు బదిలీ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, వీరి స్థానాలు భర్తీ చేసేందుకు చిత్తూరు జిల్లానుంచి 23 మంది ఎంపీడీవోలను ప్రభుత్వం జిల్లాకు బదిలీ చేసింది. వారందరికీ జిల్లా యంత్రాంగం మండలాలను కేటాయించనుంది.

● ఎక్సైజ్ శాఖలో..

నెల్లూరు (క్రైం) : ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ రజిత భార్గవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు, 12 మంది ఎస్‌ఐలు బదిలీ అయ్యారు.



కలెక్టరేట్ గణతంత్ర వేడుకల్లో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ తదితరులు

కలెక్టరేట్‌లో గణతంత్ర వేడుకలు

నెల్లూరు(హరనాథపురం), జనవరి 26 : కలెక్టరేట్‌లో గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. 100 అడుగుల స్థూపానికి జాతీయ జెండాను జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ఆవిష్కరించారు. తొలుత జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో లవన్న, కలెక్టరేట్ ఏవో షఫీ మాలిక్, డీఆర్‌డీఏ పీడీ కేవీ సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో చైర్మన్ సత్యనారాయణరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.


జిల్లా కోర్టులో జరిగిన గణతంత్ర దినోత్సవంలో ప్రధాన న్యాయాధికారి యామిని, ఇతర న్యాయాధికారులు, న్యాయవాదులు

ఉర్రూతలూగించిన
నృత్య ప్రదర్శనలు

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 26 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి నెల్లూరులోని కస్తూరిబా కళాక్షేత్రంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉర్రూతలూగించాయి. జిల్ల నలుమూలల నుంచి వివిధ పాఠశాలలు, నృత్య పాఠశాలల నుంచి 18 కళా బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమాన్ని నగర మేయర్ స్రవంతి, కార్పొరేటర్లు ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్ ఎం హరినారాయణన్, నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. 1950లో భారత రాజ్యాంగం ఆమోదం పొందిన సంఘటన ను విద్యార్థులు రూపకంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కోలాట నృత్యాలు, గిరిజన నాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రదర్శనల అనంతరం కళాకారులకు కలెక్టర్, కమిషనర్ జ్ఞాపికలు అందజేశారు.

జిల్లా కోర్టు ప్రాంగణంలో..

నెల్లూరు (లీగల్): జిల్లా కోర్టు నూతన భవనంపై జిల్లా ప్రధాన న్యాయాధికారి సీ యామిని జాతీయ జెండా ఎగుర వేశారు. 1వ, 2వ, 3వ, 4వ, 5వ అదనపు జిల్లా జడ్జిలు జీ కబర్ది, సీ సత్యవాణి, ఎల్ తేజోవతి, కే శ్రీనివాస రావు, ఎస్ సరస్వతి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కే వాణి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ బీ లక్ష్మీనారాయణ, పలువురు న్యాయాధికారులు, న్యాయ వాదులు పాల్గొన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్వర్యంలో జాతీయ జెండాను రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ వేనాటి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీ ఉమామహేశ్వర్ రెడ్డి, మద్దిబోయిన సుందరయ్య యాదవ్ ఎగుర వేశారు.


జాతీయ జెండాను ఎగర వేస్తున్న వీసీ సుందరవల్లి

వీఎస్‌యూలో..

వెంకటాచలం : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఉపకులపతి సుం దరవల్లి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి, వర్సిటీ కళాశాల ప్రిన్సి పాల్ విజయానంద్‌కుమార్ బాబు పాల్గొన్నారు.

● వెంకటాచలం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పొట్లూరి సుబ్రహ్మణ్యం, ఎంపీపీ మందా కవిత, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కోసం
రైతుల పడిగాపులు

నెల్లూరు రూరల్, జనవరి 26 : నెల్లూరు రూరల్ మండలం సౌత్‌మోపూరు సహకార సొసైటీ కార్యాలయం వద్ద రైతులు శుక్రవారం ఎరువుల కోసం పడిగాపులుపడ్డారు. వ్యవసాయ సీజన్ ముమ్మరంగా ఉన్న సమయంలో ఎరువులను తగినంతగా అందచేయడంలో ప్రభుత్వం విఫలమైందంటూ రైతులు ఆగ్రహించారు. ఈ విషయమై ఆ శాఖ నెల్లూరు ఏడీఏను వివరణ కోరగా సౌత్‌మోపూరుకు ఇప్పటి వరకు 20 లారీల ఎరువులను పంపిణీ చేశామని, సొసైటీ గోదాములో ఎరువులు నిల్వ ఉన్నాయని, గణతంత్ర దినోత్సవం సందర్భంగా సెలవు కావడంతో ఆ గ్రామ వీఏవో వచ్చేసరికి రైతులు క్యూ కట్టారని చెప్పారు. 500 బస్తాలు ఇప్పటికీ నిల్వ ఉంచామని తెలిపారు.


సొసైటీ వద్ద ఎరువుల కోసం నిరీక్షిస్తున్న రైతులు

జూనియర్ సివిల్ జడ్జిగా అపర్ణ

నెల్లూరు (లీగల్): నెల్లూరు బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది వంగా వెంకట అపర్ణ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. గతేడాది నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి నియామక పరీక్షలో ఆమె ఉత్తీర్ణత సాధించారు. ఆమెకు పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

చంద్రబాబు సభకు విస్తృత ఏర్పాట్లు


సభ ఏర్పాట్లపై చర్చిస్తున్న టీడీపీ నేతలు

నెల్లూరు (వైద్యం), జనవరి 26 : టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం నెల్లూరుకు వస్తున్నారని మాజీ మంత్రి, టీడీపీ నేత పొంగూరు నారాయణ తెలిపారు. నగరంలోని శ్రీవేణుగోపాలస్వామి కళాశాల మైదానంలో చంద్రబాబు రాకకై ఏర్పాట్లను టీడీపీ ముఖ్య నేతలతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రా... కదిలిరా సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలు కూడా భారీగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పార్టీ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తాళ్లపాక అనూరాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజెర్ల వెంకటేశ్వరెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాజా నాయుడు, మాలే పాటి సుబ్బానాయుడు, పనబాక కృష్ణయ్య, విజేతరెడ్డి, పనబాక భూలక్ష్మి పాల్గొన్నారు. కాగా, మాజీ మంత్రి పొంగూరు నారాయణ మరో మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిను ఆయన నివాసంలో కలిశారు. చంద్రబాబు సభ విజయవంతమయ్యేలా అందరూ కృషి చేయాలని టీడీపీ నాయకులతో కలిసి వారంతా తీర్మానించుకున్నారు.

కాకాణీ.. నీకు కళ్లు కనిపించవా!?

● టీడీపీ నేత సోమిరెడ్డి ఆగ్రహం


ఇంటింటికీ కరపత్రాలు ఇస్తున్న సోమిరెడ్డి

ముత్తుకూరు, జనవరి 26 : అక్రమార్జనలో మునిగితేలే మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి కళ్లు కనిపించడంలేదంటూ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. ముసు నూరువారిపాలెంలో శుక్రవారం జరిగిన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కృష్ణపట్నం పోర్టు లోని కంటైనర్ టెర్మినల్ సేవలను కావాలని తగ్గించినందుకు, ఇప్పటికే చాలా ఆధారిత కంపెనీలు మూసివేశారన్నారు. వాటిల్లో పనిచేస్తున్న ఎంతోమంది జీవనోపాధి కోల్పోయార న్నారు. మిగిలిన కంపెనీలు ఉద్యోగులను తగ్గించి వేశారన్నారు. పరిస్థితి ఇలా ఉంటే, ఒక్కరు ఉద్యోగం కోల్పోయినా నేను ముందు వెళ్లి పోరాడుతా.. అంటూ కాకాణి ఇంట్లో కూర్చుని బీరాలు పలుకుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు అవినీతితో నిండిన కాకాణి కళ్లకు కనిపించవన్నారు. దోచుకోవడమే పనిగా పెట్టుకుని, నోటికొచ్చినట్లుగా మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. ముత్తుకూరు మండలం పరిసరాల్లో ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయిన వారి ఉసురు కాకాణికి తగులుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, మల్లికార్జునయాదవ్, ఈపూరు మునిరెడ్డి, గుమ్మడి రాజాయాదవ్, రాధాకృష్ణమనాయుడు, సురేష్‌రెడ్డి, కోదండయ్య, శ్రీధర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రామకృష్ణారెడ్డి, సాయి, శ్రీనివాసులు, ఏడుకొండలు పాల్గొన్నారు.

వెంకయ్యకు పద్మవిభూషణ్ పట్ల హర్షం

వెంకటాచలం, జనవరి 26 : మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుకు పద్మ విభూషణ్ అవార్డు రావడంపై వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ ఆవరణలో ఉన్న స్వర్ణభారతీ విద్యామందిర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. వెంకయ్య చిత్రపటాన్ని ఏర్పాటుచేసి అభినందనలు తెలియజేశారు. పాఠశాలలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ట్రస్ట్ కోఆర్డినేటర్ సుబ్బానాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యా మందిర్ ప్రిన్సిపాల్ సులోచన తదితరులున్నారు. కాగా, నెల్లూరులోని శివాజీ సెంటర్‌లో వెంకయ్య అభిమానులు, బీజేపీ నాయకులు సంబరాలు చేశారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాల సీజ్

ఉదయగిరి, జనవరి 26: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు, ఎక్స్‌కవేటర్‌ను శుక్రవారం పోలీసులు సీజ్ చేశారు. మండలంలోని గన్నేపల్లి పంచాయతీ గండిపాళెం జలా శయం పిల్లాపేరు వాగు నుంచి ఎలాంటి అనుమతుల్లే కుండా ఇసుక తరలిస్తున్నారని ఉన్నతాధి కారులకు సమాచారం అందింది. దీంతో వారి ఆదేశాల మేరకు ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో దాడులు నిర్వహించి వాహనాలను స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

13 మద్యం సీసాల స్వాధీనం

ఏఎస్‌పేట: హసనాపురం గ్రామం లోని ఓ బెల్టు షాపుపై శుక్రవారం దాడిచేసి 13 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని ఒక మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	125
లేయర్ లైవ్	85
స్కిన్ చికెన్	224
స్కిన్‌లెస్	250
లేయర్	145

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ. 5962
వెండి కిలో ధర	రూ. 73,200
వెండి ఒక గ్రాము	రూ. 75.20

29న పెన్షనర్స్ ధర్నా

నెల్లూరు (సాంస్కృతికం): పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ ఈ నెల 29వతేదీ ధర్నా తలపెట్టారని, దీనికి ప్రభుత్వ పెన్షనర్లు అందరూ తరలిరావాలని యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు పీ బాబురెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లూరు బీవీనగర్‌లోని పెన్షన్ భవన్‌లో పెన్షనర్స్ సంఘం జిల్లా శాఖ నిర్వహిం చిన గణతంత్ర దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. అనంతరం సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు ఎంఎస్ గౌస్‌బాషా స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు. సమస్యల పరిష్కారానికి 29న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరసింహమూర్తి, కోశాధికారి హజరత్తయ్య, వైస్ ప్రెసిడెంట్ ఖాసిం, వీరేంద్రనాథ్, మస్తానయ్య, గోపాల్, వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కడుపు కొట్టిన జగన్

● కావలిలో చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర


మాట్లాడుతున్న టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామరాజు

కావలి, జనవరి 26: వైసీపీ పాలనలో చేతి నిండా పనిలేకుండా చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కార్మికుల కడుపు కొట్టాడని టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు ఆరోపించారు. టెక్కిలి నుంచి కుప్పం వరకు చేపట్టిన చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర శుక్రవారం కావలికి చేరింది. కావలి టీడీపీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు సూచనలతో నియోజకవర్గ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు షేక్ షరీఫ్, పట్టణ అధ్యక్షుడు నూతలపాటి శాంతికుమార్‌ల సారథ్యంలో కార్మిక చైతన్య బస్సుయాత్రకు ఘన స్వాగతం పలికారు. స్థానిక పెద్దపవని బస్టాండ్ సెంటర్‌లో కార్మికులను చైతన్య పరుస్తూ నిర్వహించిన కార్యక్రమంలో రఘురామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో చేతి నిండా పనితో కలకలలాడే 42 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సైకో జగన్‌రెడ్డి తెచ్చిన ఇసుక పాలసీతో పనిలేకుండా పోయి ఆయా కుటుంబాలు పస్తులతో అవస్థలు పడుతున్నారన్నారు. కార్మికుల సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి రాబోయే టీడీపీ ప్రభుత్వంలో వారికి మేలు కలిగేలా చేస్తామన్నారు. చంద్రబాబు నాయుడిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను తెలియచేస్తూ కళాకారుల పాటల ద్వారా కార్మికులను చైతన్య పరిచారు. అనంతరం కావలి ట్రంకు రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అంబూరి సింధూజ, టీడీపీ కావలి పట్టణ ఇన్‌చార్జి అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, ప్రధానకార్యదర్శి జ్యోతి బాబూరావు పలువురు టీడీపీ, అనుబంధసంస్థల నాయకులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా నిలిచేందుకే బస్సు యాత్ర

నెల్లూరు (వ్యవసాయం), జనవరి 26 : కార్మికులకు అండగా నిలిచేందుకే శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి కుప్పం వరకు కార్మిక చైతన్య బస్సు యాత్ర చేపట్టినట్లు టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు తెలిపారు. ఆ యాత్రలో భాగంగా నెల్లూరులో శుక్రవారం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిపూడి కల్యాణ్ అధ్యక్షతన అసంఘటిత రంగ కార్మికులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహిం చారు. రఘురామరాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులు 64 మంది మరణించినా పట్టించుకోలేదని ఆరోపించారు. కార్మిక సంక్షేమ నిధిని ప్రభుత్వం అక్రమంగా వాడుకుని కార్మికుల సంక్షేమాన్ని గాలికొది లేసిందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఇవన్నీ సరి చేస్తామని చెప్పారు. స్వర్ణకార కార్మికులకు స్వర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ దశరథరామయ్య, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, టీఎన్‌టీయూసీ జోన్-4 ఇన్‌చార్జి అంబూరు సింధుజ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు శివాజీ పాల్గొన్నారు.

ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు సన్నాహాలు

● జిల్లా కమిటీ ఏర్పాటు : ఆర్‌ఐవో

నెల్లూరు (విద్య), జనవరి 26 : ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు సన్నా హాలు ప్రారంభించ డంతో పాటు జిల్లా పరీక్షల కమిటీ (డీఈసీ)ని ఏర్పా టు చేసినట్లు ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్ష ణాధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరగనున్న ఇంటర్ పబ్లిక్ ప్రాక్టికల్స్, థియరీ పరీక్షల నిర్వహణకు జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తూ ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరభ్‌గౌర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. డీఈసీ కన్వీనర్‌గా ఆర్‌ఐవో, సభ్యులుగా ప్రిన్సిపాళ్లు టీ వరప్రసాదరావు, బీడీ దీనదయాళ్, అధ్యాపకుడు కే కొండయ్య నియమితుల య్యారన్నారు. వృత్తివిద్యా కోర్సులకు సంబంధించి సభ్యులుగా అధ్యాపకుడు డీ ఆదినారాయణ వ్యవహరిస్తారని తెలిపారు. పరీక్ష కేంద్రాల ఏర్పాటు, మౌలిక వసతుల పరిశీలన, నిర్వహణ, సిబ్బంది నియామకాల వంటి అంశాలను కమిటీ పర్యవేక్షిస్తుం దన్నారు. పరీక్షలన్నీ సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని, ఎలాంటి అక్రమాలకు అవకాశం ఉండదన్నారు. పబ్లిక్ పరీక్షలకు సంబంధించి విద్యార్థులు ఈనెల 29లోగా ఫీజు చెల్లించడానికి ఇంటర్‌బోర్డు అవకాశం కల్పించిందని చెప్పారు. నామినల్ రోల్స్‌లో ఏవైనా తప్పులుంటే ఈనెల 28లోగా ప్రిన్సిపాల్స్ సరిచేయవచ్చన్నారు. ఈ సమావేశంలో డీఈసీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ మోటార్ల చోరీపై రైతుల ఆందోళన

మనుబోలు, జనవరి 26: వ్యవసాయ మోటార్ల చోరీపై స్థానిక రైతులు శుక్రవారం ఆందోళన వ్యక్తంచేశారు. ఆరు వ్యవసాయ మోటార్లు గురువారం రాత్రి చోరీకి గురయ్యాయని, శుక్రవారం వరిపొలాలకు నీరు వేసేందుకు పొలాల వద్దకు వెళ్ళగా అక్కడ మోటార్లు లేకపోవడంతో రైతులు వాపోయారు. మనుబోలుకు చెందిన కలికి రమేష్ రెడ్డివి రెండు మోటార్లు, గూడూరు తనియాల వెంకట కృష్ణారెడ్డికి చెందిన మూడు మోటార్లు, కన్నా హరికృష్ణకు చెందిన మరో మోటారు చోరీకి గురైందని, ఒక్కో మోటా రు విలువ రూ. 32వేలు ఉంటుందని, తమకు రూ. 3 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు రైతులు పేర్కొన్నారు. అనం తరం మోటార్ల చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జగనన్న రాజ్యాంగం కాదు..
అంబేడ్కర్ రాజ్యాంగం అమలు చేయండి

● దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా


అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న దళిత నేతలు

కావలి, జనవరి 26: రాష్ట్రంలో అమలు జరుగుతున్న జగనన్న రాజ్యాంగం పక్కన పెట్టి డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కావలి ట్రంకురోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా చేసి అంబేడ్కర్‌కు విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న రాజ్యాంగం అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాలను అణచివేస్తున్నారన్నారు. రాజ్యాంగం ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా ఎస్సీ కార్పో రేషన్‌కు రావాల్సిన నిధులను జగన్ ఎస్సీల సంక్షేమానికి ఖర్చు పెట్టకుండా దారి మళ్లిస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకుడు జరుగుమల్లి విజయరత్నం, దళిత నేతలు చౌటూరు లక్ష్మయ్య, ఆలూరు బ్రహ్మయ్య, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

75 ఏళ్లలో దళిత గిరిజనులపై అణచివేతలు ఆగలేదు

అల్లూరు : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయినా దళిత గిరిజనులపై దాడులు, అణచివేతల నేటికీ ఆగడం లేదని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అల్లూరు పాతబస్టాండు కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత, గిరిజనులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ఈ ప్రభుత్వంలో దళితులు, గిరిజనులపై ఉక్కుపాదం మోపుతున్నారన్నారు. నేటికీ తమపై దాడులు చేసి పైశాచికానందం పొందుతున్నారన్నారు. దళితులు, గిరిజనులకు నేటికీ స్వాతంత్ర్యం రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు పంగులూరు ప్రసాద్, ముసలి రవీంద్ర, దానం మాల్యాద్రి, నక్కా గిరి, కోవూరు బాబు, కలిచేటి వెంకటేష్ పాల్గొన్నారు.

నెల్లూరు నగర వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి?

● నరసారావుపేట ఎంపీ స్థానానికి అనిల్

నెల్లూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు నగర వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి పేరు ప్రచారంలోకి వచ్చింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఒకటీ రెండు రోజుల్లో ఈయన పేరు అధికారికంగా ప్రకటించే సూచనలు కనిపిస్తున్నాయి. నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్‌ను నరసారావుపేట ఎంపీ స్థానానికి పంపాలని ఆ పార్టీ అధిష్ఠానం నిర్ణయించుకుంది. ఈ క్రమంలో గురువారం ఆయన్ను తాడేపల్లికి పిలిపించి మాట్లాడారు. తొలుత అనిల్ అయిష్టత వ్యక్తం చేసినా ఖచ్చితంగా వెళ్లాల్సిందేనని అధినాయకత్వం ఆదేశించినట్లు సమాచారం. ఏ విషయం ఆలోచించుకొని ఆదివారంలోపు తెలపాలని అనిల్‌ను ఆదేశించింది. ఈ క్రమంలో సిటీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. తాను సిటీ వదిలి వెళ్లాల్సి వస్తే ఆ టికెట్టు తన వ్యతిరేకులకు దక్కకుండా చేయాలనే ఉద్దేశంతో అనిల్‌కుమార్ వ్యూహాత్మకంగా పావులు కదిపినట్లు తెలుస్తోంది. తనను నరసారావుపేటకు పంపాలని నిర్ణయించుకుంటే సిటీ టికెట్టు చంద్రశేఖర్‌రెడ్డికే ఇవ్వాలని అనిల్ అధిష్ఠానాన్ని గట్టిగా పట్టుపట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆ పార్టీ పెద్దలు కూడా చంద్రశేఖర్‌రెడ్డి పేరును పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం.

కొత్తరకం రాక్షసుడు జగన్మోహన్‌రెడ్డి

● తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

ఇందుకూరుపేట, జనవరి 26 : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను భక్షించే కొత్తరకం రాక్షసుడని టీడీపీ అనుబంధ తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు, కోవూరు నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండలంలోని కుడితిపాలెంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి నిర్వ హించిన ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 28న నెల్లూరులో టీడీపీ అధినేత చంద్రబాబు నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని పిలు పునిచ్చారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడిచి జగన్మోహన్‌రెడ్డి రాజ్యాం గాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. అవినీతికి అసమర్థతకు వ్యతిరేకంగా జరిగే తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలిరా.. సభకు కోవూరు నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అనంతరం దినేష్‌రెడ్డితో కలసి ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ శ్రీపతిబాబు, రావెళ్ల వీరేంద్రచౌదరి, చెంచుకిషోర్‌యాదవ్, చెముకుల కృష్ణచైతన్య, అమరేంద్రరెడ్డి, ఇంతా మల్లారెడ్డి, ఈదురు చెన్నయ్య, రంగారావు పాల్గొన్నారు.


పెంచలకోనలో నిత్యాన్నదాన పథకానికి విరాళం అందచేస్తున్న దాతలు

పెంచలకోన, జొన్నవాడలో విరాళాలు

రాపూరు(డక్కిలి) : పెంచలకోనలో నిత్యాన్నదాన పథకానికి గూడూరుకు చెందిన భవానీ శంకర్ సింగ్, అతని సతీమణి జ్యోతిబాయ్ రూ. 1,01,116 విరాళం అందచేశారు. ఈ మేరకు కమిషనరు జానార్దరెడ్డికి నగదు అందచేశారు. కాగా, గణతంత్ర దినోత్సవం సందర్భంగా అర్చకులు జెండా వందనం చేశారు.

● బుచ్చిరెడ్డిపాళెం : జొన్నవాడలో కామాక్షితాయికి దాతలు షైపాడుకు చెందిన దివంగత గంపాల రమణమ్మ భర్త గంపాల రామసుబ్బయ్య కుటుంబ సభ్యులు 124 గ్రాముల బంగారు నెమలి కాసుల హారాన్ని చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు, ఈఓ గిరికృష్ణలకు అందజేశారు.

వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలు

కందుకూరు, జనవరి 26: కందుకూరులో శుక్రవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, విద్యాసంస్థలలో 75వ గణతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సబ్ కలెక్టరు కార్యాలయంలో సబ్ కలెక్టరు జి.విద్యాధరి, సబ్ కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ న్యాయాధికారి ఎస్.విజయ్‌బాబు, టీడీపీ కార్యాలయంలో ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆంధ్రకేసరి సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని కోవూరు రోడ్డులో ఉన్న టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కావలిటౌన్ : ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జాతీయ జెండా ఆవిష్కరించగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి, డీఎస్పీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌లు జెండా వందనం చేశారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన అలరించింది. కార్యకరమంలో తహసీల్దారు మాధవరెడ్డి, ఏవో, డివిజనల్ సర్వేయర్ ఆర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి, పించనర్ల భవన్ వద్ద సంఘం అధ్యక్షుడు ఆకుల రమణయ్య పీఎస్సాఆర్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పసుపులేటి వెంకటేశ్వర్లు, లోక్ అదాలత్ సభ్యుడు మాలకొండారెడ్డి పాల్గొన్నారు. శ్రీనివాస కల్యాణ మండపంలో పాఠశాల విద్యార్థులకు దేశభక్తి గీతాలు, నృత్య పోటీలు నిర్వహించారు. సంయుక్త సంస్థ అధ్యక్షుడు సురేంద్ర, డాక్టర్ సతీష్, ఖాదర్‌బాషా పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ రక్తనిధి భవనంలో చైర్మన్ రవిప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆర్డీవో, ఎమ్మెల్యే పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు. జిల్లా సభ్యుల గంధం ప్రసన్న, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కలికి శ్రీహరిరెడ్డి, హరినారపరెడ్డి పాల్గొన్నారు.

కావలి రూరల్ : పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వెంకటరమణ, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మాధవరెడ్డి, ఎమ్పీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆలూరు కొండమ్మ, మహిళ సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం కాంతారావు, 1వ, 2వ, రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీఐలు రాజేష్, కొండవీటి శ్రీనివాసరావు, కాటూరి శ్రీనివాసరావు, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలల్లో అధికారులు, హెచ్ఎంలు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాఘవులు, ఎమ్పీడీవో ఏవీ క్రిష్ణమోహన్, ఏవో శ్రీధర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు : తహసీల్దారు చంద్రశేఖర్, ఎంపీపీ దర్శిగుంట శశిరేఖ, ఎంపీడీఓ జ్యోతి, ఎస్‌ఐ శ్రీనివాసులు రెడ్డి, కమిషనరు ఫణికుమార్‌లు తమతమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో నీలం సాయికుమార్, ఉస్మాన్ షరీఫ్, గుమ్మడి సురేంద్ర, ఎంఈవోలు, విశ్రాంత ఉపాధ్యాయులు కొప్పు శ్రీనివాసులు పాల్గొన్నారు. నార్తుమోపూరు శ్రీచైతన్య విద్యాసంస్థల్లో కరస్పాండెంట్ శివకుమార్, డైరెక్టర్ ఖాజారంతుల్లాలు, రామకృష్ణా విద్యాసంస్థలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శ్రీచైతన్య విద్యార్థులు వేసిన దేశ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

జలదంకి : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. తహసీల్దారు ఏవీ రమణరావు, ఎంపీడీవో సింగయ్య, ఎస్‌ఐ ఆదిలక్ష్మిలు త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు.

లింగసముద్రం : తహసీల్దారు టీ.ప్రసాద్, ఎంపీడీవో యు.శేషుబాబు, ఎంఈఓ-2 శివకుమార్, సీహెచ్‌వో జీ.శ్రీనివాసులు, ఎస్‌ఐ ఎం.బాజీబాబులు ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగుర వేశారు. విద్యార్థులకు చాక్లెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వెనల జెండా రెపరెపలాడింది. ఎంపీడీవో రఫీక్‌అహ్మద్, తహసీల్దారు సుందరమ్మ, ఎస్‌ఐ బాలమహేంద్రనాయక్, ఎంఈఓ రవికుమార్, విద్యుత్ ఈఏఈ మధుబాబు,మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరావులు ఆయా కార్యాలయాల్లో, హైస్కూల్‌లో హెచ్ఎం కమల్‌కుమార్, పశు వైద్యశాలలో ఏడీఏ బ్రహ్మయ్య, జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ పొనుగోటి మౌనిక, జడ్పీటీసీ ఇంటూరి భారతి, ఎంపీటీసీలు ఇంతలపూడి రవీంద్ర, చౌడబోయిన యానాది, చెన్నిబోయిన ఓబులుకొండయ్య, ఇంటూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట : బోగోలు తహసీల్దారు హేమంత్‌కుమార్, ఎస్‌ఐ శేఖర్ బాబు, ఎంపీడీవో వెంకటసుబ్బారావులు ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సుజాత, జడ్పీటీసీ కీర్తన, జాతీయ వందనసమర్పణ చేశారు.


కావలిటౌన్ : జెండా వందనం చేస్తున్న ఆర్డీవో, ఎమ్మెల్యే


కందుకూరు : టీడీపీ కార్యాలయంలో...


ఆత్మకూరు : జెండా వందనం చేస్తున్న ఎంపీడీవో


సంగం : జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు


చేజర్ల : జెండా వందనం చేస్తున్న ఎస్‌ఐ ప్రభాకర్


కావలిటౌన్ : జెండా ఆవిష్కరిస్తున్న డాక్టర్ ...


బిట్రగుంట : జెండా వందనం చేస్తున్న తహసీల్దారు

కలిగిరి : తహసీల్దారు శ్రీరామకృష్ణ, ఎంపీడీవో జీ వెంకటేశ్వర్లులు ఆయా కార్యాలయాల్లో, టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు జాతీయ జెండాను ఎగురవేశారు. పవిత్ర, న్యూ ఇన్‌ఫాంట్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు దేశనాయకులు వేషధారణలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం మాదాల శ్రీనివాసులు, దుగ్గిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

కొండాపురం : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలలో అధికారులు, ఉపాధ్యాయులు జాతీయజెండాను ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

ఆత్మకూరు : ఇన్‌చార్జి ఆర్డీవో సంజయ్ సిన్హా, ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ ఖాసీమ్, డీఎస్పీ కోటారెడ్డి, ఇరిగేషన్ ఈఈ రాపూరు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో పీ.ఐజాక్ ప్రవీణ్, డీటీ రాజేష్‌లు పట్టణంలోని ఆయా కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జీ.వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్లు డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, జేఏసీ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, ఇరిగేషన్ ఏఈలు, ఎస్‌ఐలు ముత్యాలరావు, సాయిప్రసాద్ పాల్గొన్నారు. బీసీ, ఎస్సీ సంక్షేమశాఖ ఉపసంచాలకుల కార్యాలయాల్లో ఏబీసీడబ్ల్యూ శ్రీదేవి, ఏఎస్‌డబ్ల్యూవో బ్రహ్మానందచారి, బీసీ బాలికల కాలేజీ బాలికల వసతిగృహంలో హెచ్‌డబ్ల్యూవోలు సునీత, మమత, ఎస్సీ బాలుర, బాలికల హాస్టళ్లలో హెచ్‌డబ్ల్యూవోలు సంగీత, స్పందన జెండాను ఆవిష్కరించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో, సబ్‌జైలులో, అటవీశాఖ, వ్యవసాయం, విద్యుత్, పంచాయతీ రాజ్, ఎంఈవో, ఆర్టీసీ డిపో, అగ్నిమాపక కేంద్రంలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు.

సంగం : ఎంపీపీ పద్మావతమ్మ, తహసీల్దారు నాగరాజు, సర్కిల్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రవినాయక్, ఎస్‌ఐ నాగార్జునరెడ్డి, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, ఇరిగేషన్ కార్యాలయంలో ఏఈ ఈవీ కృష్ణ, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ, సచివాలయాల్లో ఆయా సచివాలయ కార్యదర్శులు, పంచాయతీల్లో సర్పంచులు జాతీయ జెండాను ఆవి ష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రా థమికోన్నత, ఉన్నత, ప్రైవేటు పాఠశాల్లో ఆయా పాఠశాలల పేరెంట్స్ కమిటీ చైర్మన్‌లు, ప్రధానోపాధ్యాయులు, కళాశాలల్లో ప్రిన్సిపాల్స్, వసతి గృహాల్లో వార్డెన్‌లు జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

చేజర్ల : తహసీల్దారు పీ.విజయ్, ఎంపీడీవో ఎస్ విజయలలిత, ఎస్‌ఐ ప్రభాకర్, ఏపీఎం సుజన, ఏవో శశిధర్, చిత్తలూరు పీహెచ్‌సీ డాక్టర్లు నవీన్, జ్యోతి, ఎంఈవో కళాధర్‌లు ఆయా కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. ఆదురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ పీర్ల పార్థసారధి, మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో, కార్యాలయాల్లో జెండా వందనం చేశారు.

కలువాయి : డీటీ డి.మంజుల, ఎంపీడీవో గోవర్ధన్, డాక్టర్ రమాకుమారి, ఎస్‌ఐ అయ్యప్ప ఆయా కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బి.అనిల్ కుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఏఎస్ పేట : తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు లక్ష్మీనరసింహ, పోలీస్ స్టేషన్ లో ఎస్‌ఐ ప్రసాద్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.

మర్రిపాడు : మండలంలోని పోలీస్‌స్టేషన్, తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు సచివాలయాలు, అన్ని పాఠశాలల్లో జాతీయ జండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమం లో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనంతసాగరం : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతా కాన్ని ఎగర వేశారు. వివిధ శాఖల అధి కా రులు పాల్గొ న్నారు.

● గణతంత్ర దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ వారు అనంతసాగరానికి చెందిన చల్లా భాస్కర్‌రెడ్డికి ఉత్తమ సేవా పురస్కారం, బంగారు పతకం అందజేశారు. పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఉదయగిరి : ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాలు, ఆర్టీసీ డిపో, డిగ్రీ కళాశాల, సివిల్ జడ్జి కోర్టు, విద్యుత్, ఎంపీడీవో, తహసీల్దారు, పోలీస్‌స్టేషన్, బ్యాంక్‌లు, మసీదుల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాలకేశవులు, ఎస్ఎంసీ చైర్మన్ షాకీరాబేగం తదితరులు పాల్గొన్నారు.

దుత్తలూరు(ఉదయగిరి రూరల్) : స్థానిక వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, జడ్పీ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ లెక్కల లక్ష్మీకాంతమ్మలు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్‌లలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు దుత్తలూరు సెంటర్‌లో 720 అడుగులు కలిగిన జాతీయ జెండాను ప్రదర్శిస్తూ ర్యాలీ చేపటారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, నాయకులు ఎల్‌పీ మాలకొండారెడ్డి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురం : తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు సుధాకర్ రావు, ఎంపీడీవో కార్యలయం వద్ద ఏవో చంద్రశేఖర్, మండల పరిధిలోని సచివాలయలలో పంచాయతీ కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, జివన్, పిడుగు రవింద్ర జాతీయ జెండాను ఎగురవేశారు. అన్ని పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

వరకుంటపాడు : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీదేవి, విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో షావుద్దీన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ తిరుపతయ్య, తహసీల్దారు కార్యాలయంలో రీసర్వే డీటీ నరసారెడ్డి, జాతీయ పతాకాలను ఎగురవేశారు. మిగిలిన విద్యుత్, వైద్యశాల, ఇందిరా క్రాంతిపథం కార్యాలయాల్లో జెండా వందనం జరగలేదు. కాంచెరువు పాఠశాలలో చెట్లకొమ్మల నడుమ జాతీయ జెండా చిక్కుకొని కన్పించనేలేదు. విద్యుత్, సచివాలయం, భోగ్యంవారిపల్లి పాఠశాల, వైద్యశాల లల్లో నలిగిన పాత జెండాలతోనే కాలం గడపడంపై తీవ్ర ఆరోపణలు విన్పిస్తున్నాయి. హౌసింగ్, వ్యవసాయ, సొసైటీ, బీఎస్ఎన్ఎల్ కార్యాలయాలతో పాటు బ్యాంక్, గ్రంధాలయా ల్లో జాతీయ పతాకాలను ఎగుర వేసే నాధులే కరువయ్యా రు. పెద్దిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలల ప్రాం గణంలో విద్యార్థులు ఉప్పులో మూడు రంగులు కలిపి తీర్చి దిద్దిన భారతదేశం చిత్రంతో పాటు విద్యార్థులు వివిధ రకా ల దేశ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు ని ర్వహించారు. ఉపాధ్యాయుడు రావిళ్ల నాగార్జున విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ ఎస్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వింజమూరు : అన్ని కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. అలాగే పలు కార్యాలయాల్లో పండుగ వాతావరణం నెలకొంది.


కందుకూరు సబ్ కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరణ


లింగసముద్రం : జెండా వందనం చేస్తున్న ఎంపీడీవో


ఏఎస్ పేట : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దారు


దుత్తలూరులో 720 అడుగుల జెండా..


కావలిటౌన్ : చిన్నారుల నృత్య ప్రదర్శన


కలువాయి : జెండా వందనం చేస్తున్న వైద్య సిబ్బంది


కలిగిరి : దేశ నాయకులు వేషధారణలో విద్యార్థులు


ఎస్ఆర్‌పురం : ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు


కావలిరూరల్ : గాంధీకి నివాళులర్పిస్తున్న అధికారులు


వలేటివారిపాలెం : జెండా వందనం చేస్తున్న...


అల్లూరు : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దారు


వింజమూరు : జెండాను ఎగురవేస్తున్న అధికారులు

వైభవంగా వెంగమాంబ కల్యాణం

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), జనవరి 26: దర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని తెడ్డుపాడు గ్రామంలో వెంగమాంబ పేరంటాలమ్మ కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు చేపట్టి కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం చేపట్టారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఉషశ్రీ, ఆలయ ఉప ప్రధాన అర్చకులు బెల్లంకొండ పెద్దభద్రయ్య, గ్రామస్థులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

గృహ నిర్మాణశాఖ అధికారిపై ఫిర్యాదు

సంగం, జనవరి 26: మండలంలోని గృహ నిర్మాణశాఖ అధికారిపై సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు శుక్రవారం ఎంపీడీవో గోపీకి ఫిర్యాదు చేశారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇచ్చిన సిమెంట్ వెరిఫికేషన్ పేరుతో తమ వద్ద కంప్యూటర్ లాగిన్, పాస్‌వార్డ్ తీసుకుని మాకు తెలియకుండానే మా లాగిన్‌లో సుమారు 3,395 బస్తాల సిమెంట్‌ను లబ్ధిదారులకు ఇచ్చినట్లు సీఆర్‌వో (సిమెంట్ రిలీజ్ ఆర్డర్)లు తీశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు విచారించి ఉన్నతాధికారులకు తెలియజేస్తానని వారికి హామీ ఇచ్చారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన గుడ్లూరు సీఐ

లింగసముద్రం, జనవరి 26: రాబోయే ఎన్నికల సందర్భంగా ముందు జాగ్రత్తగా గ్రామాలను సందర్శించి అన్ని వివరాలు సేకరించాలని గుడ్లూరు సీఐ బీవీవీ సుబ్బారావు ఎస్‌ఐ ఎం బాజీబాబును ఆదేశించారు. గుడ్లూరులో సీఐగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న అనంతరం శుక్రవారం లింగసముద్రం పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

కావలి రూరల్, జనవరి 26: పట్టణంలోని ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని రెండవ పట్టణ సీఐ కొండవీటి శ్రీనివాసరావు హెచ్చరించారు. రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తప్పని సరిగా యూనిఫాం ధరించాలన్నారు.

బంగారు సరుడు చోరీ

కావలి రూరల్, జనవరి 26: పట్టణంలోని మద్యలవారి వీధిలో గురువారం రాత్రి ఇంటి వద్ద ఆరుబయట దుస్తులు ఉతుకుతున్న ఝాన్సీ అనే వృద్ధురాలి మెడలోని సరుడును గుర్తు తెలియని దుండగుడు లాక్కెళ్లాడు. ఈ మేరకు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు 1వ పట్టణ పోలీసులు తెలిపారు.

172 మద్యం సీసాలు స్వాధీనం

వలేటివారిపాలెం, జనవరి 26: మండలంలోని అంకభూపాలపురం రోడ్డులోక్రమంగా మద్యం తీసుకెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఎస్‌ఐ బాలమహేంద్రనాయక్ అదుపులోకి తీసుకొని వారి నుంచి 172 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆత్మకూరు కమిషనర్‌గా ఫాజుల్లాహ్

ఆత్మకూరు, జనవరి 26: రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లా చీమకుర్తి మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న ఫాజుల్లాహ్‌ను ఆత్మకూరు నూతన మున్సిపల్ కమిషనర్‌గా శుక్రవారం చీఫ్ సెక్రటరీ నియమించింది. ఆత్మకూరులో కమిషనర్ బి నాగేశ్వరావు దాసేపల్లి నగర పంచాయతీకి బదిలీ అయ్యారు.

బీసీల ద్రోహి జగన్ : బొల్లినేని

కొండాపురం, జనవరి 26: బీసీల ద్రోహి జగన్ అని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు అన్నారు. గొట్టిగుండాలలో శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి గద్దె రామక్రిష్ణ అధ్యక్షతన జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లు ఏర్పాటుచేసి నిధులు, విధులు లేకుండా 140 పైగా బీసీ కులాలను మోసం చేసిందన్నారు. ఈసందర్భంగా గ్రామంలో వైసీపీకి చెందిన 40 ఎస్సీ కుటుంబాలు, 27 బీసీ కుటుంబాలకు చెందిన దాదాపు 200 మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, పరిశీలకులు వికాస్ హరిక్రిష్ణ, కన్వీనర్ ఎమ్.ఓంకారం, నాయకులు గంజాం రాఘవేంద్ర, యారవ క్రిష్ణయ్య, పోలినేని రమేష్, రామమోహనరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లినేని

కలిగిరి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నెల్లూరులో ఈ నెల 28న నిర్వహించే రా- కదలిరా కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పిలుపునిచ్చారు.

వింజమూరు : రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని, రానున్న ఎన్నికల్లో ఆయన సీఎం కావడం ఖాయమని ఉదయగిరి మాజీ శాసనసభ్యుడు, టీడీపీ ఇన్‌చార్జ్ బొల్లినేని వెంకటరామారావు అన్నారు. వింజమూరు పట్టణంలోని బీసీ కాలనీలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ ప్రజా దీవెనలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ మేనిఫెస్టోతో పాటు జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

చంద్రబాబు పాలన రావాలి : దామచర్ల

కావలి : రాష్ట్రాన్ని దొరికినకాడికి దోచుకుతింటూ నియంతలా వ్యవహరిస్తున్న జగన్ పాలన పోవాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చెప్పారు. కావలి టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం కావలి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ నెల్లూరులో ఈ నెల 28న జరిగే చంద్రబాబు నాయుడి సభను విజయవంతం చేసేందుకు కావలి నియోజకవర్గం నుంచి టీడీపీ శ్రేణులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు సభకు కావలి నుంచి అధిక సంఖ్యలో హాజరయ్యేటట్లు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కావలి నియోజకవర్గ పరిశీలకులు బొమ్మి సురేంద్రతోపాటు కావలి నియోజకవర్గంలోని పట్టణంతో పాటు అన్ని మండలాల టీడీపీ నాయకులు క్లస్టర్, యూనిట్, వార్డు ఇన్‌చార్జీలు అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దామచర్ల జనార్దన్

అదుపుతప్పి రోడ్డు మార్జిన్‌లోకి వెళ్లిన ఆర్టీసీ బస్సు

వలేటివారిపాలెం, జనవరి 26 : ఎదురుగా వస్తున్న కారుకు సైడు ఇవ్వబోయిఎపప ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రోడ్డు మార్జిన్ దిగి పక్కకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో డ్రైవర్‌తో సహా పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. మండలంలోని అమ్మపాలెం సమీపంలో శుక్రవారం జరిగింది. వివరాల మేరకు కందుకూరు నుంచి మొగిలి చెర్లకు బయలుదేరిన బస్సు ఎదురుగా వస్తున్న కారకు సైడు ఇచ్చే క్రమంలో అదుపుతప్పింది. బస్సు డోర్ రేకు కల్వర్టుకు తగిలి బస్సు నిలిచింది. లేకపోతే బస్సు బోల్తాపడి ఘోర ప్రమాదం జరిగేది.

అభివృద్ధికి సహకరించండి

ఉదయగిరి, జనవరి 26: మండలంలో చేపట్టే అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీపీ మూలె పద్మజావినయ్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఉదయగిరి పోలీస్‌స్టేషన్ ఎదుట రూ.3 లక్షలతో మురికి కాలువ నిర్మాణం, అన్నపూర్ణా నగర్‌లో రూ.5 లక్షలతో సిమెంట్ రోడ్డు, బస్టాండ్ సెంటర్‌లో బస్‌షెల్టర్ రూ.3 లక్షలతో ఆధునికీకరణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ ఓబులరెడ్డి, ఉప సర్పంచ్ ముర్తుజా, ఎంపీటీసీ తిరుపతి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాళ్ల్ఫీ ఎస్థానీ, మాజీ సర్పంచులు మూలె సుబ్బారెడ్డి, అక్కులరెడ్డి, ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డి, నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసులు, షంషీర్, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడుకు పద్మవిభూషణ్‌పై హర్షం

ఉదయగిరి రూరల్, జనవరి 26: భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుకు పద్మవిభూషణ్ అవార్డు దక్కడంపై టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉదయగిరి శాసనసభ్యులుగా, కేంద్ర మంత్రిగా, భారత ఉప రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన నెల్లూరు జిల్లా ముద్దుబిడ్డ వెంకయ్యకు పద్మవిభూషణ్ అవార్డు దక్కడం పట్ల ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేశారు.

దుత్తలూరు: భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుకు పద్మవిభూషణ్ అవార్డు దక్కడంపై మండల బీజేపీ సీనియర్ నాయకులు మేకపాటి మాల్యాద్రినాయుడు ఓ ప్రకటనలో ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేశారు.

రిజిస్ట్రేషన్లపై అవగాహన

ఉదయగిరి, జనవరి 26: స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం పేదలందరికీ ఇళ్లు- రిజిస్ట్రేషన్లపై సీనియర్ అసిస్టెంట్ కృష్ణచైతన్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి, సీతారామపురం, వరికుంటపాడు, మర్రిపాడు, దుత్తలూరు మండలాల వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ, రూరల్ కోవూరు, సర్వేపల్లి

బంపరు డ్రా కారు విజేత సతీష్‌కుమార్

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 26 : నగరంలోని సీఎంఆర్ షాపింగ్‌మాల్‌లో శుక్రవారం రాత్రి మెగా బంపరు డ్రా కారు లక్కీ డ్రా జరిగింది. ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హాజరై లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. కారు మెగా బంపర్ డ్రా విజేతగా కే సతీష్‌కుమార్ (కూపన్ నెంబరు 90902) ఎంపికయ్యారు. ఆయనకు వేమిరెడ్డి ఫోను ద్వారా అభినందనలు తెలిపారు. జిల్లా వినియోగదారులకు సీఎఆర్ అధినేత మావూరు శ్రీనివాసరావు, పెంచలయ్య కృతజ్ఞతలు తెలిపారు. శైలేష్, మేనేజర్ వాసు, తదితరులు పాల్గొన్నారు.



లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేసిన వేమిరెడ్డి



డీకేడబ్ల్యూ కళాశాలలో విద్యార్థినుల వందన సమర్పణ,



క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

ఘనంగా గణతంత్రం

నెల్లూరు (విద్య), జనవరి 26 : గణతంత్ర దినోత్సవాన్ని నగరంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వివిధ సంఘాలు, సంస్థల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. మిఠాయిలు పంచారు. దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని, రాజ్యాంగ విశిష్టతను వక్తలు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ నాయకుల వేషధారణ ఆకట్టుకున్నాయి.

● జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో గంగాభవాని పతాకావిష్కరణ చేసి జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. విద్యారంగం ఇప్పటికే ఎంతో ఉన్నతి సాధించిందని, మున్ముందు మరింత ప్రగతితో దూసుకెళుతుందని చెప్పారు. ఏడీలు, డిప్యూటీ ఈవోలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ● డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ గిరి పతాకావిష్కరణ చేశారు. క్రీడల విజేతలకు బహుమతులు అందచేశారు. జూనియర్ కళాశాల లో ఎన్‌సీసీ విద్యార్థులు పరేడ్ నిర్వహించి జాతీయ జెండాకు వందన సమర్పణ చేశారు. ప్రిన్సిపాల్ గిరి మాట్లాడుతూ దేశాభివృద్ధికి యువత అడుగులు వేయాలన్నారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ రమణరావు, అధ్యాపకులు కే జోజి, డాక్టర్ చెంచురామయ్య తదితరులు పాల్గొన్నారు.

● స్టోన్‌హౌస్‌పేటలోని కేఏసీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎన్‌ఎస్‌ఎస్ ఏపీ పులి చెంచయ్య, సిబ్బంది పాల్గొన్నారు. ● సరస్వతినగర్ డాక్టర్ కిషోర్స్ రత్నం కిడ్స్, రేస్ ఇంటర్నేషనల్, జేఈఈ అండ్ మెడికల్ ఒలంపియాడ్, టెక్నో స్కూల్‌లో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఆ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కృష్ణకిషోర్, జీఎం రామ్మూర్తినాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాగుంట లేవుట్‌లోని రత్నం ఫ్యూచర్ విజన్ పాఠశాలలో, రిత్విక్ ఎన్‌క్లేవ్‌లోని పాఠశాలలో, గాయత్రినగర్ కిషోర్స్ రత్నం, శ్రీకృష్ణదేవరాయ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. జూనియర్ మేనేజర్ అజయ్‌సింగ్, ఏవో సునీల్, ప్రిన్సిపాళ్లు మణి మాల, ప్రపూర్ణ, జాస్మిన్, నాగేంద్ర, కోఆర్డినేటర్ ప్రిసిల్లా పాల్గొన్నారు.

● ధనలక్ష్మీపురం రత్నం సీబీఎస్ఈ పాఠశాలలో విశ్రాంత ఆర్డీవో భక్తవత్సలరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. పలు క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. హెచ్‌ఎం రాజేశ్వరి, ఆర్ఐ గోపీచంద్ పాల్గొన్నారు.

● ఓవెల్ జూనియర్ కళాశాలలో విద్యాసంస్థల ఛైర్మన్ రంగిశెట్టి వేణు జెండాను ఆవిష్కరించారు. సీఈవో ప్రమీల, ఈడీ బాలు, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణకుమార్, డీజీఎం వాహబ్, ఏజీఎం గంగాధర్ పాల్గొన్నారు.

● రెయిన్‌బో సీబీఎస్ఈ పాఠశాలలో సంస్థ డైరెక్టర్ పద్మా సుబ్రహ్మణ్యం జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రిన్సిపాల్ అరుణ స్వయంప్రభ, వైస్ ప్రిన్సిపాల్స్ సురేఖారెడ్డి, పద్మజ సిబ్బంది పాల్గొన్నారు.

● స్టోన్‌హౌస్‌పేటలోని ఆర్‌ఎస్ఆర్‌ఎం ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గౌతం బ్రహ్మయ్య, స్థానిక కార్పొరేటర్ కామాక్షిదేవి జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పినాకిని అధ్యక్షకార్యదర్శులు సునీల్, సురేంద్ర, సాయికుమార్, ఉపాధ్యాయుడు సతీష్‌కుమార్ పాల్గొన్నారు. ● కొండాయపాళెంలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం భాస్కర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ● విశ్వసాయి జూనియర్ కళాశాలలో సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎస్ సత్యనారాయణ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. డైరెక్టర్ జీ కృష్ణమోహన్, సిబ్బంది పాల్గొన్నారు. ● ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో డీఎస్‌ఏ అధికారులు, సిబ్బంది జాతీయ జెండాకు గౌరవవందనం చేసి మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. వివిధ విభాగాల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు. డీఎస్‌డీవో యతిరాజ్, కోచ్‌లు పాల్గొన్నారు. ● రంగనాయకులపేటలోని శ్రీలక్ష్మి పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో కరస్పాండెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. ● పెద్దబజారులోని శ్రీమేధ స్కూల్‌లో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ లో పాడిన గేయాలు, చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ పీ కొండారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

● నగరంలోని నక్షత్ర స్కూల్‌లో కరస్పాండెంట్ సంధ్యరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల డైరెక్టర్లు సందీప్‌రెడ్డి, గాదిరాజు జీవన్ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. ● గోమతి నగర్‌లోని వావ్ కిడ్స్ స్కూల్‌లో కరస్పాండెంట్ శ్రీకాంత్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హెచ్‌వోడీ హిమమాలతి, సిబ్బంది పాల్గొన్నారు. ● జీవీఆర్ఆర్ కళాశాలలో సేవాభారతి, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు రక్తదాన శిబిరం నిర్వహించాయి. ఆర్‌ఎస్‌ఎస్ ఏపీ ప్రాంత బౌద్ధిక్ ప్రముఖ్ పుట్టా శేషు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ దోర్నాదుల వెంకటేశ్వర్లు, విభాగ్ సేవా ప్రముఖ్ బొందల మల్లికార్జున, ముత్తు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(హరనాథపురం): నగరంలోని వాత్సల్య అనాథ శరణాలయం పాఠశాలలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. విశ్రాంత ఎస్పీ అల్లూరు రామకృష్ణమరాజు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఏపీజీ ఈ ఎఫ్ జిల్లా ఛైర్మన్ చేజర్ల సుధాకర్‌రావు, వాత్సల్య ఆర్గనైజింగ్ కార్యదర్శి జీవీ సాంబశివరావు పాల్గొన్నారు. ● ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాయకులు నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు జిల్లా అధ్యక్షుడు మంద బాబ్జి తదితరులు పాల్గొన్నారు. ● కనుపర్తిపాడులో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీపీఆర్ విద్య పాఠశాలలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి జెండా వందనం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు (వైద్యం): ● ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ వసుంధరాదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విధుల్లో ప్రతిభ చూపిన వైద్యులకు పురస్కారాలు అందించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్, డాక్టర్ మస్తాన్‌బాషా, డాక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ● నారాయణ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులురెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మెడికల్, డెంటల్, ఫిజియోథెరపీ, నర్సింగ్, అలైడ్ హెల్త్ సైన్సెస్ విభాగాలకు చెందిన వైద్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ● ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన నేతలకు, రాజ్యాంగాన్ని రచించి జాతికి అంకితం చేసిన అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే సీవీ శేషారెడ్డి, నాయకుడు ఉడతా వెంకట్రావు, నగర అధ్యక్షుడు షేక్ ఫయాజ్, డీసీసీ ఉపాధ్యక్షుడు తలారి బాలసుధాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఏటూరి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● ఇండియన్ రెడ్‌క్రాస్ దివ్యాంగుల కేంద్రంలో కోశాధికారి సురేష్‌కుమార్ జైన్, కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్, యడవల్లి సురేష్ జెండాను ఆవిష్కరించారు. విశ్వమాత ఫౌండేషన్ సభ్యులు దేవిశెట్టి కల్యాణి పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. బలరామయ్యనాయుడు, విశ్వం, గురునాథం పాల్గొన్నారు. ● సీపీఐ కార్యాలయంలో జాతీయ జెండాను పార్టీ నగర కార్యదర్శి అరిగెల సాయి అవిష్కరించారు. నాయకులు రామరాజు, వాటంబేటి నాగేంద్ర, లీలామోహన్, ముక్తియార్, సతీష్, స్టాలిన్ పాల్గొన్నారు.

పోలీసు శాఖలో...

నెల్లూరు(క్రైం), జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని జిల్లా పోలీసు కార్యాలయం, ఎస్పీ క్యాంపు కార్యాలయం, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఘనంగా నిర్వహించారు. ఎస్పీ డాక్టర్ కే తిరుమలేశ్వరరెడ్డి తన క్యాంపు కార్యాలయంలో, పోలీసు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేసి వందన సమర్పణ చేశారు. ఏఎస్పీలు సీహెచ్ సౌజన్య, ప్రసాద్, శ్రీనివాసరావు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు. ● ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ అబ్దుల్ సుభాన్ జాతీయ జెండాను ఎగుర వేశారు. సీసీఎస్ పోలీసు స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు జెండా ఎగుర వేశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో జెండాను విజిలెన్స్ ఎస్పీ రాజేశ్వర రెడ్డి ఎగుర వేశారు. ఇన్‌స్పెక్టర్లు మాణిక్యరావు, సుధాకర్‌రెడ్డి, పెంచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నక్షత్ర పాఠశాలలో జెండా ఆవిష్కరణ వేడుకలో విద్యార్థులు, సిబ్బంది

● ఆర్టీసీ ఆర్‌ఎం కార్యాలయంలో రీజనల్ మేనేజర్ పీవీ శేషయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

● జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

భార్గవి ఆటోమొబైల్స్‌లో...

నెల్లూరు (సాంస్కృతికం): నగరంలోని భార్గవి ఆటోమొబైల్స్ షోరూమ్‌లో శుక్రవారం గణతంత్ర వేడుకలు జరిగాయి. ఆ సంస్థ ఛైర్మన్ కొండా బలరామిరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ విశేషాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ కొండా నిరంజన్‌రెడ్డి, సీజీఎం రవికుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

● గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమరసత వేదిక ఆధ్వర్యంలో నగరంలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. వేదిక అధ్యక్షుడు కోడూరు సత్యం, జయప్రకాష్, లక్ష్మీనారాయణ, జయప్రద, డాక్టర్ సతీష్, గోళ కేశవులు పాల్గొన్నారు.



కార్పొరేషన్ మేనేజర్‌కు ప్రతిభ అవార్డును అందిస్తున్న మేయర్, కమిషనర్

నగర వాసులకు మెరుగైన సేవలు

● గణతంత్ర దినోత్సవంలో కమిషనర్ వికాస్

నెల్లూరు(సిటీ), జనవరి 26 : గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో నెల్లూరు నగర ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామని కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ పిలుపునిచ్చారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసిన నివాళి అర్పించారు. అనంతరం మేయర్ స్రవంతితో కలిసి మాట్లాడారు. పలు విభాగాల అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలను అందించారు. మున్సిపల్ పాఠశాలలోని విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు. కాగా, పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో కలెక్టర్ హరినారాయణన్ నుంచి కార్పొరేషన్ ఏడీసీ శర్మద, డీసీపీ దేవీకుమారి, ఎంహెచ్‌వో వెంకటరమణయ్య, ఏఈ సుధేష్ణ, నెల్లూరు రూరల్ ఎంపీడీవో శైలేంద్రకుమార్, నెల్లూరు ఏడీఏ ఎస్ శ్రీనివాసులు, కనుపూరు కాలువ డీఈఈ గురిజాల, రూరల్ ఏపీఎం కాటంరెడ్డి సరిత, రూరల్ ఎంఈవో కార్యాలయంలో ఐఈఆర్టీ మంజుల అవార్డులు అందుకున్నారు. నెల్లూరురూరల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న రూరల్ ఎంపీడీవో శైలేంద్రకుమార్



భార్గవి ఆటో మొబైల్స్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న కొండా బలరామిరెడ్డి, ఓవెల్ కళాశాలలో జెండా ఆవిష్కరణ



శ్రీ మేధ పాఠశాలలో దేశనాయకుల వేషధారణలో చిన్నారులు



వావ్ కిడ్స్ స్కూల్‌లో గణతంత్ర వేడుకల్లో విద్యార్థులు, సిబ్బంది

నెల్లూరు(వ్యవసాయం) : పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు జెండాను ఆవిష్కరించారు. భక్తవత్సల నగర్‌లోని కృషి విజ్ఞాన కేంద్రంలో సమన్వయకర్త డాక్టర్ లలితా శివ జ్యోతి, నెల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఛైర్మన్ పేర్నేటి కోటేశ్వరరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలు

కోవూరు, జనవరి 26 : పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టుప్రాంగణంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి పీ చైతన్య పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ట్రైనీ డీఎస్పీ హేమలత, సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ రంగనాథగౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మీఈవో కార్యాలయంలో ఎంపీపీ పార్వతి, జడ్పీటీసీ శ్రీలక్ష్మి, ఎంపీడీవో శ్రీహరి, పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఆ సంస్థ రాష్ట్ర ఛైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సోమయ్య జెండాను ఎగురవేశారు.

● **బుచ్చిరెడ్డిపాళెం :** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, సచివాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, వసతి గృహాలు, పోలీస్‌స్టేషన్లలో అధికారులు త్రివర్ణ పతాకం ఎగురవేశారు. రాజకీయ పార్టీల కార్యాలయాల్లో నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దారు, ఎంపీడీవో నరసింహారావు, సీఐ హైమారావు, ఎంఈవో దిలీప్‌కుమార్, పీవీ.రత్నం. వైద్యాధికారులు, నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కమిషనర్ చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

● జొన్నవాడ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహం నుంచి బస్టాండ్ సెంటర్, గాంధీబొమ్మ వరకు, తిరిగి బస్టాండ్ సెంటర్, చెన్నూరు రోడ్డు మీదుగా తహసీల్దారు కార్యాలయం వరకు జాతీయ జాతీయ జెండాలతో బీజేపీ నాయకులు ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇనుగూరు బాలయ్య, ఎంపీటీసీ సీహెచ్, వినయ్ నారాయణ పాల్గొన్నారు.

● **విడవలూరు :** మండల పరిషత్, తహసీల్దారు కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దారు భానుప్రకాష్, జాతీయ జెండా ఎగువవేశారు. విడవలూరు హైస్కూల్ పూర్వవిద్యార్థి వల్లకలి పద్మ శ్రీనివసరావు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతులు అందజేశారు. పార్లపల్లిలో సర్పంచు రామిశెట్టి స్వాతి, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, టీడీపీ నాయకులు రామిశెట్టి వెంకటేశ్వర్లు, తాతా బాలకృష్ణ, అశోక్‌లు, ఊటుకూరు హైస్కూల్లో కోవూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ రామిరెడ్డి విజయభానురెడ్డి, వరిణి, దండిగుంట పంచాయతీల్లో సర్పంచులు రావెళ్ల మల్లికార్జున, బెల్లంకొండ సుప్రజ జెండా ఎగురవేశారు.

● **తోటపల్లిగూడూరు:** డిప్యూటీ తహసీల్దారు శివయ్య, ఎమ్పీడీవో ప్రత్యూష, ఎస్ఐ జంపానీకుమార్ జాతీయ జెండాలను ఎగరవేశారు. ఆములూరు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం అహ్మద్‌బాషా, నరుకూరు సచివాలయంలో అన్నం శారద, ఎంపీటీసీ కొణతం రఘుబాబు, కొత్తపాలెం పంచాయతీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ చేవూరు శ్రీనివాసులు, ఉపసర్పంచ్ శ్రీహరి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

● **సైదాపురం:** మండల ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండావిష్కరణలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగినేని శ్రీనివాసులు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎస్ఐ చల్లా వాసు తదితరులు పాల్గొన్నారు.

● **వెంకటాచలం:** ప్రభుత్వ కార్యాలయాల్లో, కసుమూరు, ఇస్కపాళెం, వెంకటాచలం ప్రభుత్వ ఆసుపత్రులు, స్వర్ణభారత్ ట్రస్టుతోపాటు పాఠశాలలు, కళాశాలలు, గ్రామ సచివాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. పలు చోట్ల ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



కోవూరులో జాతీయపతాకానికి గౌరవ వందనం చేస్తున్న ఎంపీడీవో శ్రీహరి



వెంకటాచలం : జనసేన పార్టీ కార్యాలయంలో..



ముత్తుకూరు : బహుమతులు ఇస్తున్న ఉపాధ్యాయులు

సర్వేపల్లిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మినేని వాణిభవాని, పినిశెట్టి మల్లికార్జున్, శ్రీహరి, షేక్ రహీమ్, చెంచయ్య, రామిరెడ్డి, మస్తాన్ పాల్గొన్నారు.

● **రాపూరు(డక్కిలి) :** డిప్యూటీ తహసీల్దార్ సురేఖ, ఎమ్పీడీవో అప్పాజీ, సీఐ సుబ్రమణ్యం, ఆర్టీసీ డిఎం అనిల్ కుమార్ జాతీయ జెండాలను ఎగరవేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.

● **ముత్తుకూరు :** అదాని కృష్ణపట్నం పోర్టులో సీఈవో జీజేరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, వేణుగోపాల్, మృత్యుంజయ రామ్ పాల్గొన్నారు. సుబ్బారెడ్డిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల, బ్రహ్మదేవి జడ్పీ ఉన్నత పాఠశాలలో జెండాలను ఎగురవేశారు.

● **పొదలకూరు :** తహసీల్దారు వీరవసంతరావు, సీఐ రాంబాబు, ఎస్ఐ మస్తానయ్య, ఎంపీడీవో నగేష్‌కుమారి, సామాజిక ఆరోగ్య కేంద్రం తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగరవేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కాగా, పట్టణంలోని గేట్ సెంటర్‌లో నున్న పోస్టాఫీసుపై జెండా ఆవిష్కరణ జరగలేదు.

ప్రజాస్వామ్యాన్ని జగన్ అపహాస్యం చేశాడు : కురుగొండ్ల

రాపూరు(డక్కిలి), జనవరి 26 : రాష్ట్రంలో ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిదని వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆరోపించారు. శుక్రవారం ఆయన రాపూరులో విలేఖర్లతో మాట్లాడారు. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజకవర్గ పరిదిలోని పీలేరులో శనివారం జరగనున్న రా...కదలిరా సభకు జనం భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. తనను రాజంపేట పార్టీ పరిశీలకునిగా పార్టీ నియమించడం జరిగిందన్నారు. ఆయన వెంట తిరుపతి ప్లామెంటు టీడీపీ ఉపాధ్యక్షుడు కోండ్లపూడి రాఘవరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు దందవోలు వెంకటేశ్వర్లు రెడ్డి, రాపూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఏదోటి కోటేశ్వర నాయుడు, కాపా శ్రీనివాసులు నాయుడు, హేమంత్ చౌదరి, సుకుమార్ తదితరులు వున్నారు.

సీఎం జగన్ పేదల పక్షపాతి : వేమిరెడ్డి

ఇందుకూరుపేట, జనవరి 26 : జగన్ పేదల పక్షపాతి అని రాజ్యసభ సభ్యుడు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొత్తూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో శుక్రవారం కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందుకూరుపేట బిట్-2 కొత్తూరులో నిర్వహించిన ఆరోగ్యశ్రీ కార్డులు, భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లబ్ధిదారులకు భూహక్కు పాసు పుస్తకాలు, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎల్‌డీఏ ఛైర్మన్ విజయ్‌కుమార్, వైసీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చింది బీపీటి విత్తనాలు కావు

● తేల్చిన నిర్ధారణ కమిటీ

మనుబోలు, జనవరి 26: చెర్లోపల్లి రైతులకు కావేరి సీడ్స్ ఇచ్చింది బీపీటి విత్తనాలు కావంటూ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శ్రీలక్ష్మీ తేల్చి చెప్పారు. కావేరి సీడ్స్ నుంచి తీసుకువచ్చిన విత్తనాలను చెర్లోపల్లి రైతులు 250 ఎకరాల్లో సాగుచేస్తున్నారు. ముందుగానే వెన్నుతీయడంతో రైతులు వాటిని నకిలీవని గుర్తించారు. దీనిపై వ్యవసాయాధికారులు రెండో దఫా గురువారం పొలాలను పరిశీలించారు. శాస్త్రవేత్త శ్రీలక్ష్మీ, జేడి కార్యాలయం ఏడిఏ నర్సోజి రావులు రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. వెన్నుతీసిన పైరును, కావేరి సీడ్స్ నుంచి తెచ్చిన విత్తనాలను క్షుణ్ణంగా పరిశీలించి బీపీటీలు కావని, ఏరకమో అంతుబట్టడం లేదని తేల్చారు. విత్తనాలను ల్యాబ్‌కు పంపి పరీక్షలు చేసి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని, తదుపరి కావేరి సీడ్స్‌పై చర్యలు తీసుకుం టామని అధికారులు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శివనాయక్, ఏవో జహీర్‌భాషా, ఏఈవో కళారాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనం... గణతంత్ర దినోత్సవం





స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ రాఘవరాజు రామలింగరాజు తనయుడు రాధాకృష్ణంరాజుకు సన్మానం



సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రథమ బహుమతి దక్కించుకున్న పంగూరు విద్యార్థులు



శకటాల ప్రదర్శనలో మొదటి బహుమతి అందుకుంటున్న విద్యాశాఖ అధికారులు

తిరుపతి(కలెక్టరేట్), జనవరి 26 : వాడవాడలా గణతంత్ర దిన వేడుకలను వేడుకగా నిర్వహించారు. తిరుపతి పోలీసు పెరేడ్ మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఓపెన్ టాప్ జీపులో ఎస్పీ పరమేశ్వరరెడ్డితో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వివిధ శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. గృహనిర్మాణశాఖ ద్వారా జగనన్న ఇళ్ల ప్రదర్శన , వైద్య ఆరోగ్య శాఖ 108, 104 సేవలు, విద్యాశాఖ స్మార్ట్‌కాస్ రూమ్స్, పోలీసుశాఖ దిశ, గస్తీ, ఫాల్కన్, మొబైల్ కంట్రోల్ కోస్టు, దేవదాయశాఖ ఆధ్వర్యంలో జ్ఞానప్రసూనాంబ ఆలయ నమూనా శకటం,పౌరసరఫరాల శాఖ ఎండీయూ వాహనాలను ప్రదర్శించాయి.విద్యాశాఖ శకటానికి ప్రథమ స్థానం, గృహ నిర్మాణ శాఖ శకటానికి ద్వితీయ స్థానం దక్కింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జాతీయ భావన, దేశీయ సంస్కృతి, సంప్రదాయాలు, భిన్నత్వంలో ఏకత్వం,వసుధైక కుటుంబం, దేశభక్తుల త్యాగనిరతి తదితర అంశాలపై చిన్నారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు అలరించాయి.ఏర్పేడు మండలం పంగూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన వందేమాతరం జయహో నృత్య ప్రదర్శన మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. తిరుపతికి చెందిన ఎస్వీడబ్ల్యూ కళాశాల విద్యార్థినుల మూకాభినయం రెండవ బహుమతిని గెలుచుకుంది. బాలభవన్ విద్యార్థులు ప్రదర్శించిన విశాల విశ్వంలో మన భారతదేశం నృత్య ప్రదర్శన అలరించింది. పోలీసు జాగిలాలు సైని, సోని, బిందుల విన్యాసాలు అబ్బురపరిచాయి.330మంది అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ వెంకటరమణారెడ్డి ప్రశంసాపత్రాలు అందజేశారు. 6,651 స్వయం సహాయకసంఘాల్లోని 41,776మంది సంఘ సభ్యులకు బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, ఉన్నతి పథకాల లబ్ధిదారులకు రూ.342.28కోట్లు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళా సంఘాలకు రూ.2.72కోట్ల రుణాల నమూనా చెక్కులను పంపిణీ చేశారు.జేసీ శుభం బన్సల్, నగరపాలకసంస్థ కమిషనర్ హరిత, ఎస్పీ పరమేశ్వరరెడ్డి, డీఆర్వో పెంచలకిషోర్, ఆర్డీవో నిశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





జాతీయజెండా రంగు వస్త్రాలతో తిరుమల వెంకన్నను దర్శించుకున్న మహారాష్ట్ర యువతి సమత





ఉన్నతాధికారుల జెండావందనం



టీటీడీ చైర్మన్, ఈవో, జేఈవో, సీవీఎస్వో పతాక వందనం



టీటీడీ వేడుకల్లో కవాతు

సూళ్లూరుపేటలో గూడూరు ఎమ్మెల్యే మంతనాలు

- అనుచరులతో సుదీర్ఘంగా చర్చించిన వరప్రసాద రావు

తడ, జనవరి 26: గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద రావు సూళ్లూరుపేటలో తన అనుచరులతో సమావేశమయ్యారు.గతంలో తిరుపతి ఎంపీగా పనిచేసిన సమయంలో సూళ్లూరుపేట, తడ ప్రాంతాల్లో తనకంటూ వర్గాన్ని ఆయన ఏర్పాటు చేసుకున్నారు. గూడూరు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలోనూ వారితో సఖ్యతగా వ్యవహరించేవారు.ఈసారి వైసీపీ అధిష్ఠానం ఆయనకు టిక్కెట్ నిరాకరించడంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిశారన్న వార్తలు గుప్పుమన్నాయి.గూడూరు అసెంబ్లీ, తిరుపతి ఎంపీ సీట్లలో ఏదో ఒక దానిలో ఆయన పోటీలో ఉండే అవకాశముంది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఆయన సూళ్లూరుపేటకు వచ్చి తన అనుచరులతో సమావేశం నిర్వహించారు. వారిని జనసేనలోకి ఆహ్వానిస్తూ చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.వైసీపీలో అసమ్మతి నాయకులు ఎమ్మెల్యే సంజీవయ్య అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ అధిష్ఠానానికి తలనొప్పిగా మారిన సమయంలో గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ సైతం ఇలా మంతనాలు చేస్తుండడం వైసీపీ నేతలను ఆందోళనకు గురి చేస్తోంది.

నేదురుమల్లికి టికెట్ ఇస్తే పనిచేయం!

- విజయసాయిరెడ్డికి తేల్చి చెప్పిన వెంకటగిరి వైసీపీ నేతలు
- కొడుకును వ్యతిరేకిస్తున్న వారికి మాజీ మంత్రి రాజ్యలక్ష్మి బుజ్జగింపులు

తిరుపతి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇస్తే తాము పనిచేసేది లేదని వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ నేతలు ఎంపీ విజయసాయిరెడ్డికి తేల్చి చెప్పేశారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి విజయానికి పనిచేయాల్సిందేనని, లేదంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని ఆయన చేసిన హెచ్చరికలను వారు ఏమాత్రం ఖాతరు చేయలేదని సమాచారం.విశ్వసనీయ సమాచారం మేరకు ఈనెల 25న గురువారం వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన సుమారు 30మంది ముఖ్య నాయకులను తాడేపల్లికి ఆహ్వానించారు.వెంకటగిరి వైసీపీ కన్వీనర్ ఢిల్లీబాబు, ఎంపీపీ తనుజారెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్, జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, బాలాయపల్లి ఎంపీపీ విజయభాస్కర రెడ్డి, వెంకటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర రావు, రాపూరు ఎంపీపీ ప్రసన్న, జడ్పీ వైస్ చైర్మన్ ప్రసూన, పెంచలకోన మాజీ చైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి, రమణారెడ్డి, కలువాయి జడ్పీటీసీ అనిల్‌రెడ్డి, తదితరులతో పాటు సైదాపురానికి చెందిన నాయకులు విజయసాయిని కలిశారు.సమావేశంలో రాంకుమార్ ముందు మాట్లాడటానికి నాయకులు ఇష్టపడకపోవడంతో ఆయన్ను మరో గదిలోకి పంపి విజయసాయి ఒక్కరే వారితో మాట్లాడారు.వెంకటగిరి వైసీపీ అభ్యర్థిగా రామ్‌కుమార్‌రెడ్డిని అధినేత జగన్ ఖరారు చేశారని, ఆయన గెలుపుకోసం అందరూ కృషి చేయాలని ఆయన వారిని కోరారు.అయితే వారిలో అత్యధికశాతం మంది నాయకులు తామంతా ఆనం వర్గమనే ఉద్దేశంతో రాంకుమార్‌రెడ్డి పక్కన పెట్టేశారని, ఏమాత్రం విలువ ఇవ్వడంలేదని వాపోయారు. ఆయన అభ్యర్థి అయితే తాము ఏమాత్రం సహకరించమని, అభ్యర్థిని మారిస్తేనే పనిచేస్తామని స్పష్టం చేసినట్లు తెలిసింది.రామ్‌కుమార్‌రెడ్డిని జగన్ ఖరారు చేసేశారని, ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని విజయసాయి హెచ్చరించారు. అయినా వెంకటగిరి నుంచీ వెళ్ళిన నాయకులెవరూ ఖాతరు చేయలేదు. దీంతో ఖంగుతిన్న విజయసాయి ఓ మెట్టు దిగి వారి ఫిర్యాదులను అధినేత దృష్టికి తీసుకెళతానని హామీ ఇస్తూ ఓ పది రోజుల్లో తానే వెంకటగిరి వచ్చి అందరితో చర్చిస్తానని అనునయించి పంపించారు.దీంతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అభ్యర్థిత్వం విషయంలో అధిష్ఠానం పునరాలోచనలో పడిందన్న ప్రచారం నియోజకవర్గంలో పెద్దఎత్తున మొదలైంది. కాగా నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తనను వ్యతిరేకిస్తున్న నాయకుల జాబితా అందజేసి వారిని పిలిపించి సర్దుబాటు చేయాల్సిందిగా అభ్యర్థించినందునే విజయసాయిరెడ్డి వెంకటగిరి నియోజకవర్గం నుంచీ జాబితాలోని నాయకులను పిలిపించినట్టు సమాచారం. తాను నేరుగా కలసి అభ్యర్థించకుండా అధిష్ఠానం ద్వారా ఒత్తిడితో తనకు అనుకూలంగా మార్చుకోవాలని రామ్‌కుమార్‌రెడ్డి యత్నించడంతోనే మొత్తం కథంతా అడ్డం తిరిగిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ఆయన్ను వ్యతిరేకిస్తున్న నాయకులను బుజ్జగించడానికి ఆయన తల్లి, మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి రంగంలోకి దిగారు. వెంకటగిరి నియోజకవర్గ ప్రజల్లో ఇప్పటికీ ఆమె పట్ల ఆదరాభిమానాలు, గౌరవం వున్నాయి. దాంతో ఆమె గత మంగళవారం నుంచీ వెంకటగిరిలో మకాం వేసి రామ్‌కుమార్‌ను వ్యతిరేకిస్తున్న వారిని తన నివాసానికి ఆహ్వానించి మాట్లాడుతున్నారు. మరి కొందరి ఇండ్లకు ఆమే వెళుతున్నారు. ఈసారికి ఎన్నికల్లో తన తనయుడికి మద్దతివ్వాలని అభ్యర్థిస్తున్నారు. అయితే ఏకంగా అధినేత దూత అయిన విజయసాయిరెడ్డి ఎదుటే తాము పనిచేసేది లేదని తేల్చి చెప్పేసిన వైసీపీ నాయకులు రాజ్యలక్ష్మి బుజ్జగింపులకు మెత్తబడతారా అన్నది అనుమానంగానే వుంది. మొత్తంమీద వెంకటగిరిలో టికెట్ విషయమై వైసీపీ అధిష్ఠానం పునరాలోచనలో పడిందన్న ప్రచారం మాత్రం నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది.



విజయసాయిరెడ్డితో సమావేశమైన వైసీపీ నేతలు

ముగ్గురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ

తిరుపతి డిప్యూటీ కమిషనర్‌కు స్థాన చలనం

తిరుపతి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి):గూడూరు, నాయుడుపేట, సూళ్ళూరుపేట మున్సిపల్ కమిషనర్లు బదిలీ అయ్యారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా వున్న పి.చంద్రమౌళీశ్వర రెడ్డి మంగళగిరిలోని మెప్మా ఎండీ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టుకు బదిలీ అయ్యారు. ఆ స్థానంలో అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ ఎస్.అమరయ్య బదిలీపై రానున్నారు. గూడూరు కమిషనర్ ఎం.వెంకటేశ్వర్లు బదిలీపై అనంతపురం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా వెళ్ళగా ఆయన స్థానంలో గుంటూరు జిల్లా పిడుగురాళ్ళ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు బదిలీపై రానున్నారు. నాయుడుపేట కమిషనర్ వి.శ్రీనివాసరావు ప్రకాశం జిల్లా గిద్దలూరు కమిషనర్‌గా బదిలీ కాగా ఆయన స్థానంలో రాజంపేట కమిషనర్ ఎం.జనార్ధన రెడ్డి బదిలీపై నియమితులయ్యారు. సూళ్ళూరుపేట కమిషనర్ ఎస్.నాగేంద్ర కుమార్ తన మునుపటి నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో సూపరింటెండెంట్ పోస్టుకు వెళ్ళగా ఆయన స్థానంలో రాయచోటి కమిషనర్ గంగాప్రసాద్ నియమితులయ్యారు.

బ్యాంకు సొమ్ముతో రాజకీయ లాభం!

శ్రీకాళహస్తి, జనవరి 26 : టౌన్ బ్యాంక్ సొమ్ముతో కొనుగోలు చేసిన బహుమతులను గణతంత్ర దినోత్సవం సాక్షిగా ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడేసిన వైనమిది.శ్రీకాళహస్తి టౌన్ బ్యాంకు పని వేళలను ఇటీవల మార్చారు. రోజూ రాత్రి 8గంటల వరకు, అలాగే ఆదివారం బ్యాంకు పని చేస్తుంది.శుక్రవారం సెలవు రోజుగా ప్రకటించారు.ఈ సందర్భంగా సమావేశం నిర్వహించారు. షేర్ హోల్డర్లకు, ఖాతాదారులకు క్యారియర్ బాక్సులను బ్యాంకు తరపున ప్రోత్సాహక బహుమతుల కింద అందజేశారు.బ్యాంకు సొమ్ముతో కొనుగోలు చేసిన ఆ బహుమతుల్లో 900బాక్సులను తాజాగా రాజకీయ లాభాపేక్షతో పక్కదారి మళ్ళించడమే విమర్శలకు దారితీసింది. శ్రీకాళహస్తి పట్టణంలో శాంతారాం జే పవార్ కుటుంబం రాజకీయంగా బలమైనది. ఆ కుటుంబం నుంచి పురపాలక సంఘం చైర్మన్, ముక్కంటి ఆలయ చైర్మన్‌గా పలు దఫాలు ఎన్నికయ్యారు.వారికి పెద్దఎత్తున వ్యాపార సంస్థలు ఉన్నాయి. గత ఎన్నికల సమయంలో టీడీపీ నుంచి వైసీపీలో చేరాక శాంతారాం కన్నుమూయడంతో ఆ కుటుంబం రాజకీయాలకు దూరంగా ఉంది. ఈ క్రమంలో వైసీపీ ఆ కుటుంబానికి చెందిన ది స్కూల్ వేదికగా ఓటు బ్యాంకు రాజకీయం చేసిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ది స్కూల్ పాఠశాలలో శుక్రవారం జరిగిన గణతంత్ర దిన వేడుకలకు ఎమ్మెల్యే మధుసూదన రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బ్యాంకు నగదుతో కొనుగోలు చేసిన 900 క్యారియర్ బాక్సులను ది స్కూలు విద్యార్థులకు అందజేశారు.రాజకీయ కోణం లేకపోతే శ్రీకాళహస్తిలో వందలాది పాఠశాలలుండగా ది స్కూల్‌ను మాత్రమే ఎందుకు ఎన్నుకున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



ది స్కూల్ విద్యార్థులకు బహుమతులందజేస్తున్న ఎమ్మెల్యే మధు

ఎట్టకేలకు బీవీపాళెం రిసార్ట్‌కు మోక్షం

రేపు ప్రారంభానికి ఏర్పాట్లు



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రిసార్ట్ రెస్టారెంట్

తడ, జనవరి 26: మండలంలోని భీములవారిపాళెం వద్ద నిర్మించిన రిసార్ట్ ఎట్టకేలకు ఐదేళ్ల తరువాత పర్యాటకులకు అందుబాటులోకి రానుంది. పులికాట్ సరస్సు ద్వారా పర్యాటకులను ఆకర్షించాలనే ఉద్దేశంతో 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్ర ప్రభుత్వం స్వదేశీ దర్శన్ పేరిట భీములవారిపాళెం వద్ద రిసార్ట్ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. సుమారు రూ.12కోట్ల అంచనాతో రిసార్ట్ నిర్మాణం ప్రారంభం కాగా పనులు పూర్తయ్యే నాటికి రూ.16 కోట్లు వ్యయం అయింది. 2019 మార్చి నాటికి 90శాతం పనులు పూర్తి అయ్యాయి. ఇంతలో ఎన్నికలు జరిగి వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో పనులు మందకొడిగా సాగాయి. టెండరు దక్కించుకొన్న కాంట్రాక్టరు అదే ఏడాది నవంబరు నాటికి నిర్మాణం పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాడు. అయితే రిసార్ట్ ప్రారంభానికి మోక్షం కలగ లేదు. అంతేకాకుండా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నడపాల్సిన రిసార్టును ప్రభుత్వం ప్రైవేటు పరం చేసింది. ఏడాదికి రూ.27 లక్షల లీజుకు చెన్నైకు చెందిన ఓ సంస్థకు అప్పగించింది. సదరు సంస్థ గత ఏడాది మరో రెండు కోట్ల రూపాయల వ్యయంతో రిసార్టుకు మరమ్మతులు చేసింది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ రిసార్ట్‌ను ప్రారంభించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, పర్యాటకశాఖ మంత్రి ఆర్‌కె రోజా, తిరుపతి ఎంపీ గురుమూర్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అదుపుతప్పి ఆటో బోల్తా

ఒకరి మృతి, ముగ్గురికి గాయాలు



మృతి చెందిన పెంచలమ్మ

నాయుడుపేట టౌన్, జనవరి 26: మండలంలోని అన్నమేడు గ్రామ సమీపాన ఆటో బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందగా, ముగ్గురికి గాయాలయ్యాయి. మండలంలోని వేముగుంటపాళెం గ్రామానికి చెందిన పెంచలమ్మ, సుజాతమ్మ, రాణెమ్మ, చెంచుకృష్ణమ్మ శుక్రవారం నాయుడుపేటకు ఆటోలో బయలుదేరారు. అన్నమేడు సమీపంలోకి రాగానే అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పెంచలమ్మ(40) మృతి చెందగా, మరో ముగ్గురు మహిళలకు గాయాలయ్యాయి. పెంచలమ్మ మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యతో పాటు క్రీడలూ అవసరం



విద్యార్థినికి నగదు ప్రోత్సాహకం అందజేస్తున్న ఎల్లసిరి గోపాల్ రెడ్డి

గూడూరు, జనవరి 26: విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని పీఆర్ క్లబ్(పెల్లేటిరామిరెడ్డి కల్లబ్) సీనియర్ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం క్లబ్ వార్షికోత్సవ సందర్భంగా విద్య, క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ప్రతి ఏడాది విద్య, క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకే నగదు బహుమతులను అందచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిద్దారెడ్డి, శ్రీకంటి రామమోహన్ రావు, చెవూరు విజయమోహన్‌రెడ్డి, కోడూరు మీరారెడ్డి, శ్రీకర్‌రెడ్డి మధురెడ్డి, పేటేటి వెంకటేశ్వరరావు, వాసుదేవరరావు, బాలకృష్ణమ నాయుడు, బిల్లు పెంచలయ్య, సురేంద్రనాథరెడ్డి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరుకు చేరుకున్న రజకుల పాదయాత్ర



రజక సంఘ నేతలకు స్వాగతం పలుకుతున్న ప్రజాసంఘాల నాయకులు

గూడూరు, జనవరి 26: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలన్న డిమాండ్‌తో ఆల్ ఇండియా రజక సంఘం రాష్ట్ర నాయకుడు నాగమల్లేశ్వరరావు తిరుపతి నుంచి విజయవాడకు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం గూడూరుకు చేరుకుంది. ఇక్కడ ప్రజాసంఘాల నాయకుల ఆయనకు స్వాగతం పలికారు. జాతీయ రహదారి పోటుపాళెం రోడ్డు నుంచి స్థానిక టవర్‌క్లాక్ కేంద్రం వరకు పాదయాత్ర నిర్వహించి అక్కడ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ 16 రాష్ట్రాల్లో రజకులు ఎస్సీలుగా ఉన్నారని తెలిపారు. మన రాష్ట్రంలో కూడా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్‌వీ సుబ్బయ్య, నాశిన భాస్కర్‌గౌడ్, జగదీష్, ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చైతన్య యాత్రను జయప్రదం చేయండి

కోట, జనవరి 26: గూడూరు నియోజకవర్గంలో ఈనెల 27వ తేదీన జరిగే చంద్రన్న కార్మిక చైతన్య బస్సుయాత్రను జయప్రదం చేయాలని టీఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు వాటంబేటి చెంగల్‌రావు కోరారు. నియోజకవర్గ కేంద్రమైన గూడూరు, చెన్నూరులో ఉదయం 9గంటల నుంచి బస్సుయాత్రలు ప్రారంభమవుతాయన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

గూడూరు, జనవరి 26: స్థానిక కోర్టుసెంటర్‌లో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణాధ్యక్షుడు ఆరికట్ల బాలకృష్ణమనాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, చావా వాసుదేవరావు, గాలి ప్రకాష్‌నాయుడు, నరేంద్ర, శ్రీనివాసరావు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం

రూ.3.44 కోట్లు

తిరుమల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.3.44 కోట్లు లభించింది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ గురువారం లెక్కించి శుక్రవారం ఉదయం ప్రకటించింది. ఇక, గురువారం 54,105 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 23,590 మంది తలనీలాలు సమర్పించారు.



నాయుడుపేటలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న జడ్జి సంయుక్త



సూళ్లూరుపేటలో జెండా ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న ఆర్డీవో చంద్రముని



9వ బెటాలియన్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమాండెంట్ ప్రకాష్



సీఐఎస్ఎఫ్ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న షార్ డైరెక్టర్



కోటలో ఎంపీపీ అంజమ్మ, ఎంపీడీవో భవానీ, జడ్పీటీసీ కోటయ్య, ఎంఈవో జెండా వందనం





గూడూరులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్డీవో కిరణ్‌కుమార్, ఎమ్మెల్యే వరప్రసాదరావు, డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి - జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న జిల్లా అదనపు న్యాయమూర్తి షమ్మీపర్వీన్ సుల్తానాబేగం

మువ్వన్నెల జెండా రెపరెపలు

గూడూరు, జనవరి 26: గణతంత్ర దినం సందర్భంగా వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. గూడూరు సబ్‌కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఆర్డీవో కిరణ్‌కుమార్‌తో పాటు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. తహసీల్దారు లీలారాణి, సీఐలు వెంకటేశ్వరరావు, పాపారావు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీఈవో శివప్రకాష్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ జాతీయజెండా ఆవిష్కరించారు. స్థానిక దర్గా వద్ద దర్గాకమిటీ ఆధ్వర్యంలో ముస్లింలు గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, కోర్టు ఆవరణలో ఏడవ అదనపు జిల్లా జడ్జీ షమ్మీపర్వీన్ సుల్తానాబేగం, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు లీలారాణి, ఎస్‌కేఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఆవిష్కరించారు.

చిల్లకూరు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాసులు జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఆర్‌ఐ రమ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ అంజిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

వెంకటగిరిటౌన్: మండల పరిధిలోని 9వ బెటాలియన్‌లో కమాండెంట్ ప్రకాష్ జెండా ఎగురవేసి వందనం చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తనూజా రెడ్డి, తహసీల్దార్ రమేష్ బాబు, మున్సిపల్ కార్యాలయం వద్ద కమీషనర్ రమణయ్య, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ సంగమేశ్వర రావు, ఎస్‌ఐ నరసింహారావు జెండా ఎగురవేశారు. వెమలపాళెంలోని గాంధీ విగ్రహం వద్ద గుమ్మళ్లపు డిల్లీబాబు జాతీయ జెండా ఎగురవేశారు. కాగా, మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవానికి ఛైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, పలువురు కౌన్సిలర్లకు ఆహ్వానం అందకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమయ్యాయి.

వెంకటగిరి: మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తన నివాసంలోని టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఆవిష్కరించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగోటి నాగేశ్వరావు, కాపా శ్రీనివాసులు నాయుడు, నరసింహులు, సుధ, రవి, శ్రీహరి, నాని, సుకుమార్, హేమంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట: మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఛైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ ఛైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, మేనేజర్ మహ్మద్‌ఖాదర్‌మొహిద్దీన్, కౌన్సిలర్లు చంద్రారెడ్డి, దారా రవి, అశోక్, శాంతి, షబ్బీర్, జరీనా తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట టౌన్: పట్టణంలోని కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి సంయుక్త జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. న్యాయవాదులు పార్థసారధిరెడ్డి, సోమశేఖర్, కిషోర్, చెంగయ్య, దశయ్య, చదలవాడ కుమార్, శ్రీనివాసులు, హరనాథ్‌రెడ్డి, రమణయ్య, రఫీ, నారాయణ పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం జాతీయ జెండా ఆవిష్కరించారు.

సూళ్లూరుపేట: షార్‌లోని అంతరిక్ష కేంద్రీయ పాఠశాల మైదానంలో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జాతీయ జెండా ఎగురవేశారు. మార్చ్ ఫాస్ట్‌లో సీఐఎస్ఎఫ్ దళాలు, ఎన్‌సీసీ క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురి అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. సీఐఎస్ఎఫ్ బలగాలాల విన్యాసాలు ఆకట్టుకొన్నాయి. సీఐఎస్ఎఫ్ కమాండెంట్ రేఖా నంబియార్, షార్ గ్రూపు డైరెక్టర్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో చంద్రముని, కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తి అనిల్ కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నరేంద్రకుమార్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు సుదర్శన్‌రావు, ఏవో గీతావాణి, ఎంపీడీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తడ: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొలవి రఘురెడ్డి, ఎంపీడీవో ఆమోస్‌బాబు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు జయజయరావు, డిప్యూటీ తహసీల్దారు శరత్‌బాబు, ఎమ్మార్సీలో ఎంఈవో మల్లికార్జున్‌రావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీనివాసులురెడ్డి, భీములవారిపాళెం చెక్‌పోస్టు రవాణాశాఖ కార్యాలయం వద్ద ఎంవీఐ బాలకృష్ణ, ఏఎంవీఐ ప్రభాకర్‌రావు, తడకండ్రిగ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచు జయప్రద, తడ వద్ద సర్పంచు ఆర్ముగం జాతీయ జెండా ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు.

కోట: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంజమ్మ, జడ్పీటీసీ కోటయ్య, ఎంపీడీవో భవానీ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు పద్మావతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ నాగబాబు, విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి, బీసీ బాలుర గురుకులంలో గురుకులాల జిల్లా కన్వీనర్ నారాయణరావు జాతీయ జెండా ఎగురవేశారు.

పెళ్లకూరు: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు రామయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా, ఎంపీడీవో సురేష్‌బాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీకాంత్, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో మించల శంకరయ్య జాతీయ జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. ఆర్‌ఐ సంతోషిబాయి, ఏవో అన్నపూర్ణరావు, వైస్ ఎంపీపీ సుధారాణి, వీఆర్వోలు వంశీ, తేజ, మోబీనా, కల్యాణి, సుమతి, ఏపీవో దయానందం, ఎంపీటీసీ కన్నలి కుమార్‌స్వామి, నాయకులు పీవీ రమణారెడ్డి, అట్ల కృష్ణయ్య, ఇలకా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఓజిలి: తహసీల్దారు శివరామసుబ్బయ్య, ఎంపీడీవో రజనీకాంత్, ఎంఈవో శైలజ, ఎస్‌ఐ ఆదిలక్ష్మి వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగువేసి వందనం చేశారు. అలాగే మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, గ్రామ సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వెల జెండా రెపరెపలాడింది.

చిట్టమూరు: స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ నిరంజన్ కుమార్, మండల కార్యాలయం వద్ద ఎంపీడీవో సాలెడ్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ గోపి జాతీయ జెండా ఎగురవేశారు. జట్పీటీసీ సభ్యుడు వెంకటయ్య, గునపాటిపాళెం ఎంపీటీసీ సభ్యుడు పకీరయ్య, ఆర్‌ఐ మధులత పాల్గొన్నారు.

డక్కిలి: స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో తహసీల్దారు రమేష్ బాబు, మండల కార్యాలయంలో ఎంపీడీవో ప్రసన్న, పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, బాలయోగి గురుకుల కళాశాలలో పిన్సిపాల్ సరస్వతి, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో వెంకటేశ్వర్లు, జాతీయ జెండా ఎగరవేశారు.

దొరవారిసత్రం: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు గోపినాథరెడ్డి, మండల కార్యాలయంలో ఎంపీడీవో రఘురామయ్య, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో-2 కృష్ణయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ తిరుమలరావు, బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ తిరుపతయ్య జెండా ఎగురవేశారు.

బాలాయపల్లి: స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయం వద్ద కార్యాలయ ఏవో వినీల్ కుమార్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ వీరనారాయణ జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు.









ఓజిలి, పెళ్లకూరు, చిల్లకూరు, చిట్టమూరులో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న తహసీల్దార్లు శివరామసుబ్బయ్య, రామయ్య, శ్రీనివాసులు, డీటీ నిరంజన్‌కుమార్

టీడీపీలో చేరిన కోగిలి గ్రామస్తులు



టీడీపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్

చిట్టమూరు, జనవవరి 26: చిట్టమూరు మండలం కోగిలి గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు రషీద్, ముజీమీర్, అబ్దుల్ ఆధ్వర్యంలో వైసీపీ మైనార్టీ నాయకులు ఖలీల్, పెద్ద కాలేష్ సాహెబ్, మస్తాన్ సాహెబ్‌తో పాటు పలువురు కార్యకర్తలు టీడీపీలో చేశారు. వారికి సునీల్‌కుమార్ కండువాకప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గణపర్తి కిషోర్‌నాయుడు, నాయకులు బిల్లు చెంచురామయ్య, జనార్దన్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, చిన్నారావు, కస్తూరయ్య, కృష్ణారెడ్డి, గిరి నాయుడు, చెంచురామయ్య ఆచారి, మణి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ అనుబంధ కమిటీల నియామకం

బాలాయపల్లి, జనవరి 26: ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీలను నియమించినట్లు నియోజకవర్గ ఇన్‌చార్జి సురేష్ మాదిగ తెలిపారు. మహాజన సోషలిస్టు సంఘం అధ్యక్షుడుగా అక్కుర్తి రామయ్య, ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడుగా కిరణకుమార్, మహిళా సమైక్య అధ్యక్షురాలిగా పల్లంకొండ తర్నమ్మ ను నియమించినట్లు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ల బదిలీ

నాయుడుపేట/గూడూరు, జనవరి 26: నాయుడుపేట, గూడూరు మున్సిపల్ కమిషనర్లు బదిలీ అయ్యారు. నాయుడుపేట కమిషనర్ వి.శ్రీనివాసరావు ప్రకాశం జిల్లా గిద్దలూరుకు బదిలీ అయ్యారు. కడప జిల్లా రాజంపేటలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న జనార్దనరెడ్డి ఇక్కడకు రానున్నారు. అలాగే గూడూరు మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వర్లు అనంతపురం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. పిడుగురాళ్ల పురపాలక కమిషనర్‌గా పనిచేస్తున్న ఏ.వెంకటేశ్వర్లు ఇక్కడకు రానున్నారు.

గూడూరులో చోరీ

గూడూరు, జనవరి 26: స్థానిక బినిగీ సాహెబ్‌పేట ప్రాంతంలోని ఓ ఇంటిలో దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. 1వ పట్టణ పోలీసులు కథనం మేరకు... బినిగీ సాహెబ్ పేటలో నివాసం వుంటున్న ఇస్మాయిల్ నాలుగు రోజులు క్రితం బెంగళూరుకు వెళ్లాడు. శుక్రవారం ఇంటికి రాగా తాళం పగలగొట్టి వుంది. లోపలికి వెళ్లి చూడగా బీరువాను పగలకొట్టి నాలుగన్నర సవర్ల బంగారాలు ఆభరణాతో పాటు రూ.25 వేలు నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ పాపారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పచ్చదనంపై అవగాహన

సూళ్లూరుపేట, జనవరి 26: సూళ్లూరుపేటలోని వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్ఎస్ వలంటీర్లు శుక్రవారం మండలంలోని కారిజాత గ్రామంలో పచ్చదనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, సర్పంచు సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న డక్కిలి తహసీల్దారు రమేష్‌బాబు, పెళ్లకూరు మండలం చావలి సచివాలయ సర్వేయర్ సూర్యనారాయణ - ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోష్‌రావు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న నాయుడుపేట ఈఈ ప్రసన్నకుమార్

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

డక్కిలి/పెళ్లకూరు/నాయుడుపేట టౌన్/తడ, జనవరి 26: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారులు ప్రశంసాపత్రాలు అందజేశారు. తిరుపతిలో జరిగిన గణతంత్ర దిన వేడుకల్లో డక్కిలి తహసీల్దారు రమేష్‌బాబు కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అలాగే రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్‌ఐ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ హర్షవర్ధన్, వీఆర్వోలు నాగేంద్ర, మోహన్, సురేష్ గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. పెళ్లకూరు వీఆర్వో రవిచంద్ర, చావాలి సచివాలయ సర్వేయర్ సూర్యనారాయణ కలెక్టర్ వెంకటరమణారెడ్డి నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. నాయుడుపేట విద్యుత్‌శాఖ ఈఈ ప్రసన్నకుమార్ ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోష్‌రావు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. జయవాడలో జరిగిన కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ లక్ష్మీషా, ఈడీ ప్రసాద్, జీఎం నాగభూషణం చేతులు మీదుగా తడ హౌసింగ్ ఏఈ సత్యనారాయణ ప్రసంశాపత్రాన్ని అందుకున్నారు.

విద్యతోనే ఉజ్వల భవిత



విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేసిన పూర్ణచంద్రరావు

గూడూరు, జనవరి 26: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆడిటర్ పూర్ణచంద్రరావు అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీబాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో 8,9,10 తరగతుల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు పూర్ణచంద్రరావు దాతృత్వంతో ఉపకార వేతనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు తనవంతు సాయం చేశానన్నారు. కార్యక్రమంలో మాధవీలత, పార్వతి, అనిత, వసంత, వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, శివకుమార్ పాల్గొన్నారు.

రక్తదానం



రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే కిలివేటి తదితరులు

నాయుడుపేట, జనవరి 26: నాయుడుపేట శ్రీవేమ డిగ్రీ కళాశాలలో కళాశాలలో టీఎంఆర్ విద్యాసంస్థల అధినేత తంబిరెడ్డి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రారంభించారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ ఛైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ అధికారి మధుసూదన్‌రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి నరేంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ రంజిత్‌రెడ్డి, మేనేజర్ జితేంద్రరెడ్డి తదితరులు ఉన్నారు.

సూళ్లూరుపేట: పట్టణంలోని తారక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ క్లబ్ హాలులో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కట్టబోయిన వెంకటేష్ యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ప్రారంభించారు. యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు నూరిశెట్టి గోపికృష్ణ, ధనారెడ్డి, ప్రశాంత్, మహీధర్ రెడ్డి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వే వేగవంతం

కోట, జనవరి 26: మండలంలోని ఊనుగుంటపాళెం, రుద్రవరం గ్రామాల్లో శుక్రవారం కులగణన సర్వే చేశారు. సచివాలయ సిబ్బంది ఇంటింటా తిరిగి కుటుంబసభ్యుల వివరాలను యాప్‌లో నమోదు చేశారు.